బెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరము గ్యారంటీ ఉన్నవి 347-క్రొత్త EX MOTOR
బెక్స్‌మో ఇండస్ట్రీస్ (ఇం) కోయంబత్తూరు. పాత్ర రోడు, విజయవాడ-1

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ** విజయవాడ ఆదివారం 14—11—1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 220 10 పుటలు 18 పైసలు

శుభ సమయములకు చక్కని బహుమతులు
ప్రతి బంగారు, వెండి వస్తువు పొత్త పైగల మా పేరు శ్రేష్ఠతకు పర్యాయపదమునకు మీకు పూరి
బాపాలాల్ & కం.
పాత వెయ్యి వారు, రసూల్ బజారు, మద్రాస్-3.

విదేశ పర్యటన ఫలితాలపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సంతృప్తి

యుద్ధంతో సమిత్తం లేకుండా బంగ్లా సమస్య పరిష్కారానికి కృషి పట్ల ఆశాభావం

ఆరు దేశాలలో మూడు వారాలు పర్యటించి ఢిల్లీకి ఆగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 13 :

ప్రధాని శ్రీమతి గాంధి ఆరు దేశాలలో మూడు వారాలపాటు పర్యటించి, ఆయా దేశాల నాయకులతో "సంతృప్తికరమైన" సమాలోచనల జరిపి నేడు ఇచ్చటకు తిరిగివచ్చారు.

బంగ్లాదేశ్ సమస్యను యుద్ధంతో నిమిత్తం లేకుండా పరిష్కరించవచ్చునా అనే విషయం తాను కలుసుకున్న వివిధ దేశాల నాయకులందరి ఆలోచనలో ఉన్నదనీ ఆ విషయంలో ఆయా దేశాల నాయకులందరూ కించన లేకుండా కృషిచేయగలరని తాము ఆశిస్తున్నట్లు ఆమె ఇక్కడకు రాగానే పత్రికా విలేకరులతో చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్య ఎంతకాలంలో పరిష్కారం కాగలదనేది చెప్పడం సాధ్యం కాదనీ, ఇప్పుడు తాము తమ సహచరులతో సమాలోచనలు జరిపి ఒక నిర్ణయానికి రావలసిఉంటుందనీ కూడా శ్రీమతి గాంధి అన్నారు.

విదేశాలలో తాము జరిపిన చర్చలు తమకు సంతృప్తి కలిగించాయని ప్రధానమంత్రి పత్రికా విలేకరులకు చెప్పారు.

ప్రపంచ నాయకులతో మీరు జరిపిన చర్చల దృష్ట్యా యుద్ధంతో నిమిత్తం లేకుండా బంగ్లాదేశ్ సమస్యను పరిష్కరించవచ్చునని మీరు భావిస్తున్నారా? అని ప్రశ్నించగా, నా మనస్సు, నేను కలుసుకున్న వారి మనస్సు కూడా ఈ ప్రశ్న పైనే లగ్నమై ఉంది. పరిస్థితిని గూర్చి భారతదేశం మదింపును, ఇప్పుడు జరుగుతున్న దాని వల్ల కలిగే పరిణామాలను నేను ప్రతివారికి తెల్పాను. అంతర్జాతీయంగా ప్రయత్నిస్తారని నేను భావిస్తున్నాను. అయితే వారి కృషి ఎంతవరకు రాణిస్తుందో నేను చెప్పలేను అని ఆమె ప్రత్యుత్తరమిచ్చారు.

ఒక విలేకరి: మీకు, అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌కు ఏ విషయంలోనూ విభేదం కుదరలేదని కొన్ని పత్రికలలో వార్తలు వచ్చాయి.

శ్రీమతి గాంధి: అది పూర్తిగా యదార్థమని నేను భావించడం లేదు.

ప్రశ్న: భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం వస్తే జోక్యం కలుగజేసుకొనకుండా ఉండేందుకు అమెరికా శాయశక్తులా ప్రయత్నిస్తుందని విదేశాంగమంత్రి శ్రీ రోజర్స్ చెప్పారు.

శ్రీమతి గాంధి: నాకు తెలియదు.

తమ పర్యటన అనంతరం, అమెరికా, తదితర దేశాలు పరిస్థితిని మరింత బాగా అవగా

(మిగతా 4 వ పేజీలో)

"బంగ్లాదేశ్ కాందిశీకులు తిరిగి వెళ్లిపోవాలనుకుంటున్నారు. అక్కడికి వెళ్లే సరికి భారతదేశం కాందిశీకులు అంటారా వాళ్లని?"

ఇంగ్లీష్ క్రికెట్ పర్యటన రద్దు

లండన్, నవంబరు 13 : 1972 ఫిబ్రవరిలో భారత్‌లో పర్యటనకు రానున్న ఇంగ్లీషు కవుంటీ క్రికెట్ జట్టు పర్యటన కూడా రద్దు చేయబడ్డది. పెక్రీడాకారులు లేని కారణంగా యా గింది

అంధత్వ నివారణకు దీక్షతో వైద్యుల కృషి

దక్షిణ ప్రాంత కంటి వైద్యుల సభ ప్రారంభిస్తూ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13 : అంధత్వంతో బాధపడే లక్షలాది ప్రజల బాధను నివారించడానికి కంటి వైద్యుల పరిశోధనలు జరిపి, దీక్షతో కృషి చేయాలని, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేటి ఉదయం ఇక్కడ పరోజినీదేవి సమస్పత్రి ప్రాంగణంలో దక్షిణ రాష్ట్రాల నేత్ర వైద్యుల సభను ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

సభకు వందమంది ప్రతినిధులు హాజరైనారు. డాక్టర్ మహమ్మద్ షఫీమెహబ్రీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అంధులైనప్పటికీ ప్రతిభ వ్యుత్పత్తులు కలిగి, గొప్ప రచనలు సాగించిన మిల్టన్, సూరదాస్, చిలకమర్తి లక్ష్మీనరసింహం వంటి ప్రాజ్ఞులకు ఉపముఖ్యమంత్రిజోహార్లర్పించారు. వైద్యులు చక్కని గోష్ఠి జరిపి పరిష్కారం చేసి ఈ అంధత్వ నివారణకు తోడ్పడాలని ఆయన కోరారు. దేశంలో 40 లక్షల మంది పుట్టు అంధులు, 60 లక్షల మంది అంధత్వంతో బాధపడుతున్నవారు ఉన్నారని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

సమావేశానికి వచ్చినవారికి డాక్టర్ హరిశ్చంద్ర హృదయపూర్వకంగా స్వాగతం పలికారు.

పరోజినీ ఆసుపత్రిలో కంటి రోగాలకు చేస్తున్న అధునిక చికిత్సలను గూర్చి డాక్టర్ శివారెడ్డి వివరిస్తూ, ఈ సంస్థ అభివృద్ధి కావడానికి ప్రభుత్వం చేస్తున్న సహాయానికి ధన్యవాదాలు తెలిపారు. పౌష్టిక పదార్థాలు తక్కువైనందువల్ల, కేరా అంధత్వం తొలి దశలో సరయిన సహాయం లభించనందువల్ల ఈ వ్యాధి వ్యాపిస్తున్నదని ఆయన చెప్పారు.

డాక్టర్ మహమ్మద్ షఫీమెహబ్రీ (నవంగిస్తూ, తల్లిదండ్రులు కంటి రోగంలో బాధపడేవారయితే వారి పిల్లలకు ఆ వ్యాధి

(మిగతా 2 వ పేజీలో)

భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధమవస్తే అమెరికా తల దూర్చదు

విదేశాంగ మంత్రి రోజర్స్ స్పష్టీకరణ: సరిహద్దులలో ఉద్రిక్తత సడలింపునకు దౌత్య రీత్యా కృషి చేస్తున్నట్లు వెల్లడి

వాషింగ్టన్, నవంబర్ 13 :

భారత-పాకిస్తాన్ దేశాలమధ్య యుద్ధం ప్రారంభమైతే దానిలో తల దూర్చకుండా ఉండడానికి అమెరికా శాయశక్తులా ప్రయత్నించగలదని, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ విలియమ్ రోజర్సు నిన్న ఇక్కడ స్పష్టంచేశారు.

మరే యుద్ధంలోనూ జోక్యం చేసుకోవాలనే సంకల్పం మనకులేదు అని కూడా ఆయన ఇక్కడ జర్నలిస్టు సొసైటీ ఇచ్చిన విందు సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.

ఈ పరిస్థితిలో సాధ్యమైనంత ఎక్కువ నిగ్రహం ప్రదర్శించవలసిందిగా ఉభయ దేశాలను అమెరికా కోరిందని శ్రీ రోజర్స్ తెల్పారు.

భారత్—పాకిస్తాన్ సరిహద్దులలోపై న్యాయాలు మోహరించబడినందుకు అమెరికా చాలా ఆందోళన చెందుతున్నదని ఆయన తెల్పారు.

భారత్—పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తత పెరుగుతూండటం పట్ల నిక్సన్ ప్రభుత్వం ఇదివరలో ఆందోళన వ్యక్తం చేసిందిగాని, నిన్న శ్రీ రోజర్స్ చేసిన వ్యాఖ్యలను బట్టి, పరిస్థితి ఇప్పుడు మరింత తీవ్రమైనట్లు అది భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది.

ప్రస్తుత సంఘర్షణలు కొన్ని రోజులలో తీవ్రమైన శత్రుచర్యలకు దారి తీయవచ్చునని మేము ఆందోళన చెందుతున్నాం అని కూడా ఆయన అన్నారు.

ఉభయదేశాల మధ్య యుద్ధాన్ని నివారించేందుకు అమెరికా శాయశక్తులా కృషి చేస్తున్నదని కొన్ని ప్రశ్నలకు సమాధానంగా శ్రీ రోజర్స్ ప్రత్యుత్తరమిచ్చారు.

యుద్ధం ప్రారంభమైనట్లయితే, దానిలో తలదూర్చకుండా ఉండడానికి మనం శాయశక్తులా ప్రయత్నిస్తాం. మరొక యుద్ధంలో పాల్గొనే సంకల్పం మనకులేదు అని ఆయన చెప్పారు.

ఇటీవల వారాలలో పెచ్చు మీరిన సరిహద్దు ఉద్రిక్తతలను సడలించేందుకు భారత పాకిస్తాన్ దేశాలు రెంటిలోనూ అమెరికా దౌత్య రీత్యా ప్రయత్నిస్తోందని శ్రీ రోజర్స్ వెల్లడించారు.

ప్రపంచ వ్యవహారాలలో భారతదేశం విశిష్ట విధానం, ప్రత్యేకించి భారత— సోవియట్ మైత్రి ఒప్పందం దృష్ట్యా మారుతుందా? అని ప్రశ్నించగా, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గతవారం వాషింగ్టన్ వచ్చినప్పుడు ఈ విషయమై అమెరికా ప్రభుత్వానికి పూర్తి హామీ ఇచ్చారని శ్రీ రోజర్స్ సమాధానం చెప్పారు.

ఇస్లామాబాద్‌లోని ప్రభుత్వానికి సైనిక సామగ్రులకు సంబంధించిన విడిభాగాల సరఫరాను తాత్కాలికంగా నిల్పివేయాలని గత సోమవారం నాడు ప్రభుత్వం చేసుకున్న నిర్ణయం మూలంగా పాకిస్తాన్‌తో అమెరికా సంబంధాలకు హానికలుగలేదని కూడా విదేశాంగ మంత్రి చెప్పారు.

భారత్ సమస్యలపై విల్లీ బ్రాంట్ సానుభూతి

శ్రీమతి ఇందిరా గాంధి కృతజ్ఞత

బాన్, నవంబరు 13 : భారత దేశం యొక్క సమస్యలను, ముఖ్యంగా తూర్పు బెంగాల్ సమస్యను సానుభూతితోను, సదవగాహనతోను అర్థం చేసుకున్నందుకు పశ్చిమ జర్మనీ చాన్సలర్ విల్లీ బ్రాంట్‌కు భారత ప్రధాన మంత్రి శ్రీమతి యిందిరా గాంధి తమ కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. ఆమె మూడు రోజులపాటు యిక్కడ చర్చలు పూర్తిచేసుకుని వియనమైనెత్తా విల్లీ బ్రాంట్ పేర ఒక తంతి పంపించారు.

తమ చర్చలు చాలా ఫలప్రదంగా విజయవంతంగాను ముగిశాయిఅని ఆమె అందులో పేర్కొన్నారు.

అవామీ లీగ్‌తో చర్చకు యాహ్యా ఖాన్ సుముఖత?

ఢిల్లీలో వెల్లడి: ఏ పరిష్కారానికైనా ప్రజా ప్రతినిధుల ఆమోదం ముఖ్యమని ప్రధాని వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబరు 13 : పాకిస్తాన్‌లో ప్రస్తుత పరిస్థితికి రాజకీయ పరిష్కారాన్ని కనుగొనేందుకు అవామీలీగ్‌తో సంభాషణలు జరుపడానికి పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ సుముఖత వ్యక్తం పరచినట్లు వచ్చిన వార్త నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి దృష్టికితీసుకు రాబడింది.

ఈ వార్తపై శ్రీమతి గాంధి నేరుగా వ్యాఖ్యానించకుండా, మాట్లాడుతూ ఏ పరిష్కారాన్నయినా ఆమోదించడం, లేదా తిరస్కరించడమనేది తూర్పు బెంగాల్‌లో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సంబంధించిన విషయమని, వారికే ఆ హక్కు కలదని అన్నారు.

షేక్ ముజిబుర్ రెహమాన్ వారిచే అంగీకరించబడిన నాయకుడని కూడా ఆమెఅన్నారు.

భారత్‌లో చేరే విషయాన్ని తూర్పు బెంగాల్ ప్రజలు నిర్ణయించుకోవలసిన విషయమని ఇటీవల తాను చెప్పినట్లు ఒక వార్తా సంస్థ (పి. టి. ఐ. కాదు) వెల్లడించిన వార్త సర్వాబద్ధమని శ్రీమతి గాంధి చెప్పారు.

ఒక విలేకరి ప్రధాన మంత్రి దృష్టికి ఈ వార్త తెచ్చారు.

శ్రీమతి గాంధి సమాధానమిస్తూ తాను అలా ఎప్పుడూ చెప్పలేదని ఖండితంగా చెప్పారు.

—o:o—

45 వేల అమెరికా సేన

వియత్నాం నుంచి జనవరినాటికి తొలగింపు

వాషింగ్టన్, నవంబరు 13: వియత్నామ్ నుంచి వచ్చే జనవరి నాటికి 45 వేల మంది అమెరికన్ సైనికులను ఉపసంహరించగలమని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆ తర్వాత మరి కొన్ని దళాలను ఉపసంహరించగలమని, దీని విషయమై వచ్చే ఫిబ్రవరి ఒకటన లేదీన ప్రకటన చేస్తానని ఆయన తెలిపారు.

క్రిస్మస్ పండుగ నాటికి 25 వేల సైన్యాన్ని, జనవరిలో 20 వేల సైన్యాన్ని స్వదేశానికి తీసుకువస్తామని, జనవరి తర్వాత వియత్నామ్‌లో వుండే అమెరికన్ సైనికుల సంఖ్య 139 వేలు వుంటుందని ఆయన అన్నారు.

కంబోడియా రాజధాని నాంఫేన్ చుట్టు పట్ల పోరాటం జరుగుతున్నదని నాంఫేన్ నుంచి సమాచారం చేరింది.

దయా దాక్షిణ్యాలున్న మనిషి కాలదన్నుకుంటే
మిగిలేదేమిటి? కష్టాలు!
ఆశీర్వదించవలసిన వాళ్లని
దుఃఖపెట్టినవారు సుఖపడగలరు?
నేడే చూడండి!
అన్నపూర్ణ కంబైన్స్
తల్లి కూతుళ్ళు
దర్శకత్వం: జి. రామిరెడ్డి
అన్నపూర్ణ

అన్నపూర్ణ ఆర్ట్స్

అన్నివర్గాల ప్రేక్షకులు ముక్తకంఠంతో మెచ్చుకుని, పదే పదే చూస్తున్న ఏకైక చిత్రం!
డి. వి. యస్ ప్రొడక్షన్స్
చిన్ననాటి స్నేహితులు
డి. వి. యస్ రాజు
కె. విశ్వనాథ్
తప్పక చూడండి!

రక్తి ముక్తి భక్తి సమ్మేళనం
శ్రీకృష్ణావతారం!
ఆబాలగోపాలాన్ని రంజింప
చేసే రంగులపంట
శ్రీకృష్ణలీల!
నవంబర్ 18 విడుదల!
బసంత్ పిక్చర్స్ వారి
శ్రీకృష్ణలీల
ఆబాలరంగుల చిత్రం
నిర్మాత-దర్శకుడు:
హోమీ వాడియా

కూచిపూడి
ఆరుద్ర
సంగీతం
బి. గోపాలం
నిర్వహణ
పి. సుబ్రహ్మణ్యం
పూర్ణా
NAVRANG

ఒరిసిపోని నిలువెత్తదే వజ్రం!
పరీక్షలో నెగ్గినదే ప్రణయం!
ఆరెండింటిలో... నిలువెత్తు గెలవబిన ఆదర్శప్రేమ
కథారూపంగా "చిన్నాదేవి"
అందుకే విజయనగర సామ్రాజ్యాధినేత హృదయ సింహాసనానికి అధినాయిక కాగలిగింది..
చిన్నాదేవి నయనాలలో రతిరాజు
ధనుర్బాణాలను తిలకించిన
శ్రీకృష్ణదేవరాయలు ఆమెను
తన గుండెల్లో భద్రపరచుకున్నాడు.
వారిద్దరి పలుకు రహస్యం
తెలుసుకోవాలంటే...
పి. రాధాకృష్ణ మూవీస్ సమర్పణ
పద్మిని పిక్చర్స్ వారి
శ్రీకృష్ణదేవరాయలు
ఈస్ట్‌మన్ కలర్
చూడండి!

మంచికీ మానవతకూ లిటుపెక్కడ?
సహనానికి సౌశీల్యానికి స్థానమెక్కడ?
మంచి మానవతా సహనం సౌశీల్యం నిజంగా
గెలుస్తాయా? ఉరుకుకున్న మబ్బులు
విడిపోతాయా? చూడండి!
రామాలయం
నిర్మాత: కె. బాబూరావు
దర్శకత్వం: కె. ఏ. తజాకరి

SUVARNA

ప్రపంచ యాత్ర*
ఒకే ఒక రు.1/-తో
మైసూరు రాష్ట్రం లాటరీ
...పారిస్, రోమ్, టోకియో లేదా న్యూయార్క్. ప్రపంచం మీకు స్వాగత మివ్వడానికి ఎదురు చూస్తున్నది. పెద్ద బహుమతిని గెలుచుకున్న అదృష్టవంతులు దానిని అనుభవించే అనేక విధాలలో ఇదొకటి.

(2 సీరీస్)
1,00,000 ల — 2 ప్రథమ బహుమతులు
50,000 ల — 2 ద్వితీయ బహుమతులు
10,000 ల — 2 తృతీయ బహుమతులు
5,000 ల — 2 చతుర్థ బహుమతులు
1,000 ల — 10 పంచమ బహుమతులు
500 ల — 100 ఆరవ బహుమతులు
100 ల — 1000 సప్తమ బహుమతులు
50 ల — 2000 అష్టమ బహుమతులు
ఎక్కడాలేని కన్సోలేషన్ బహుమతులు.....
ప్రతి ఒక్క సీరీస్‌లోను మొదటి ఆరు బహుమతులు పొందిన టిక్కెట్లకు ముందూ, వెనుకాగల టిక్కెట్లకుకూడా కన్సోలేషన్ బహుమతులు లభించగలదు.

*ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ననుసరించి
డ్రా తేదీ 21 నవంబర్, 1971
ప్రతి టిక్కెట్టు 1 రూపాయి మాత్రమే
సోల్ పెర్మింగ్ ఏజెంట్లు:
మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్,
(లాటరీ డివిజన్) 'హరినివాస్', 38, కన్నింగ్‌హామ్ రోడ్, బెంగుళూరు-1వి. టెలిఫోన్: 26718
బ్రాంచీలు: బొంబాయి-34: అరుణ్ చేంబర్స్, కాల్‌దేవ్ మెయిన్ రోడ్.
టెలిఫోన్: 377742 & 375991 ● న్యూ ఢిల్లీ-1: 10ఎ, గోవింద్ మార్గ్, "హెచ్" బ్లాక్.
కన్నాట్ సర్కస్. టెలిఫోన్: 44565 ● మద్రాసు-1: 35/37, తంబుచెట్టి వీధి, టెలిఫోన్: 23692

వైద్యము

స్త్రీలకుందా? డా॥ సూరత్‌కర్ "అంతర్గతం" వాడి చక్కగా మాట్లాడండి. [illegible] Ramakant Bros 30, Shanwarpeth, Poona-30. [illegible] ఇంగ్లీషులో వ్రాయవలెను.

ఏద్యా విషయము

ఆరువేలో ఆలోపేతిక్ డాక్టర్లు కాగలరు. [illegible]రుగా, పోస్టుద్వారా తెలుగు, ఆంగ్లములోనే క్షణ సాయపడ్డును. ప్రత్యేక వైద్య సంచిక వైద్య గ్రంథములు, గవర్నమెంటు రిజిస్ట్రేషన్‌లు (Govt. Registration) లభించును AMTC, 30, N.V.St., Madras.21

సవరణ

ఆంధ్రపత్రికలో, 8—11—71 తేదీన [illegible] పేజీలో, కీలంధ్రారెడ్డి జ్యోతిలర్స్ అండ్ సన్సు కళాశాల, కమ్మం ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపాల్ పేరు కె. రామచంద్రరావు అని పొరపాటు పడినది. ప్రిన్సిపాల్ కె. రామచంద్రరావు అని చదువుకొన గలరు.

హోమియోపతి

హోమియోపతిక్ డాక్టర్లుగా రిజిస్ట్రేషన్ పొందుటకై ఇంగ్లీషు తక్కువ హిందీలో వ్రాయండి Board of Homeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

పుస్తకములు

గ్రామ మునసబుల పరీక్షా దర్పణము 1, 2 భాగములు. క్రొత్త సవరణలతో ప్రశ్నలకు జవాబులు. వెం కూ. 5—50. పోస్టేజి అదనం. బాల సరస్వతీ బుక్ డిపో, మద్రాసు—1.

మిలిటరి ఇంజినీర్ సర్వీసెస్

సికింద్రాబాద్ నందు 20 మంది ఆఫీసర్ల వేర్వేరు కుటుంబములకు నివాస వసతులు నిర్మించు పనికి టెండర్లు యివ్వదానికి గాను 20—11—197 వరకు బిడ్ ఇంజినీర్, సదర్న్‌జోన్, పార్టు సెంట్‌బార్కి, మద్రాసు9 వారు దరఖాస్తులు కోరుతున్నారు. అంచనా విలువ రు 7.83 లక్షలు. ఇతర వివరములకు 10.11.1971 తేది ఇండియన్ గెజెట్ జర్నల్ చూడండి. davp683(872)71

దక్షిణ మధ్య రైల్వే

రైల్వేస్టోర్స్ & ఎక్విప్‌మెంటు ప్రదర్శన

రైల్వేకు అవసరమైన వివిధ స్టోర్సు మరియు ఎక్విప్ మెంటుకు సంబంధించిన ప్రదర్శనగా కాదాని రైల్ నిలయం, పరేడుసికింద్రాబాద్—25 నందు 1971 నవంబరు 20, 21 తేదీలలో (2 రోజులు) మ. 3 గం. నుండి రాత్రి 9 గంటల వరకు ఏర్పాటు చేయబడును. ప్రస్తుతం ఈ స్టోర్సు, పరికరాలను దూర ప్రాంతములనుండి తెప్పించు కోవడం జరుగుతూంది. స్థానిక పరిశ్రమలకు ప్రోత్సాహమిచ్చేందుకు మరియు ఈ రైల్వే సేవలు పొందుతున్న ప్రాంతముల ప్రమాణము మను వృద్ధి చేసేందుకు ఈ ప్రదర్శన యొక్క ముఖ్యోద్దేశము.

ప్రదర్శనతోపాటు, నమూనాల సాంపిల్సు, పూర్తి వివరములు, స్పెసిఫికేషన్లు మీలువరి ఉపయోగపు విలువలు లోగడ కొనుగోలు ధరలు కూడా ప్రతి వస్తువునకు అనుక్రమ కలిగి, అడిగిన వారికి ఈ ప్రదర్శన రాలములో అందజేయ బడును.

పారిశ్రామికులు, ఉత్పత్తిదార్లు సంస్థలు విస్తారా అందరు ఈ ప్రదర్శనకు దయలో విచ్చేయ వలసినదిగా కోరుతూ మీకు, మాకు కూడా ఉపయోగించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయ ప్రార్థన.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్.

Pub 357/71.72

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్సు శాఖ (ప్రాజెక్టుల విభాగము)

సూపరింటెండింగ్ ఇంజినీర్‌వారి ఆఫీసు.

నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, ఒంగోలు

DIS. NO. DB—D 12. M. 41/1547M/ Dated 9.11.1971

టెండరు నోటీసు నెం. 7/71—72

ఈ క్రింద వివరించిన పనులకు I నుండి III తరగతులకు చెందినకాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లను 16—12—71 తేది, సా: 4 గంటల వరకు స్వీకరించి అదే రోజు సా. 4—30 గంటలకు తెరవబడును.

వ.నెం.	పనిపేరు	ధరావతు	సేల్సుటాక్సుతో చేర్చి టెండరు విలువలో శాతము	కాంట్రాక్టు పరిమితి	కాంట్రాక్టర్ విధానము
1.	ఒంగోలు బ్రాంచి కాలువ కి.మీ. 5.63 నుండి 7.24 (మై.3/4 నుండి 4/4) వరకు మట్టి త్రవ్వకపు పనులు.	రు 7500	రు—పై. 20—60	6 నెలలు	ఎల్.ఎస్
2.	ఒంగోలు బ్రాంచి కాలువ కి.మీ. 7.24 నుండి 8.75 (మై.4/4 నుండి 5/3+330) వరకు మట్టి త్రవ్వకపు పనులు.	6125	20—60	6 నెలలు	ఎల్.ఎస్
3.	ఒంగోలు బ్రాంచి కాలువ కి.మీ. 9.66 నుండి 11.27 (మై.6/0 నుండి 7/0) వరకు మట్టి త్రవ్వకపు పనులు.	5400	20—60	6 నెలలు	ఎల్.ఎస్
4.	ఒంగోలు బ్రాంచి కాలువ కి.మీ. 20.0 నుండి 21.6 (మై.12/4 నుండి 13/4) వరకు మట్టి త్రవ్వకపు పనులు.	5650	20—60	6 నెలలు	ఎల్.ఎస్
5.	ఒంగోలు బ్రాంచి కాలువ కి.మీ. 21.6 నుండి 23.2 (మై.13/4 నుండి 14/4) వరకుమట్టి త్రవ్వకపు పనులు.	5800	20—60	6 నెలలు	ఎల్.ఎస్

1. టెండరు డాకుమెంట్లు పరపరా నిమిత్తము దరఖాస్తులు, కొత్త నిబంధనల ప్రకారము, తాముఏ తరగతి కాంట్రాక్టర్లయినది తెలిసే రిజిస్ట్రేషన్ దాఖలాలు, మరియు పే అండ్ అకౌంట్సు ఆఫీసర్, ఎస్. ఎస్. ప్రాజెక్టు, గుంటూరు—4 వారి పేర్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలో టెండరు సెడ్యూలు ఖరీదుకు తీసుకున్న డిమాండు డ్రాఫ్టును జత పర్చి 2—12—1971 తేదీలోగా ఈ ఆఫీసుకు అందునట్లు పంపవలెను. సదరు తేదీకి దరి మిలాఖత్తు దరఖాస్తులు సాధారణముగా పరిశీలింపరు. టెండరు డాకుమెంట్లు పరపరా నిమిత్తము ఈ ఆఫీసులో 4—12—71 నుండి 11—12—71 వరకు రెండు రోజులు చేర్చి ఆఫీసు పని రోజులలో ఉ. 10—30 నుండి సా: 5 గం. వరకు లభించును. టెండరు డాకుమెంట్లు స్వయంగాగాని లేక అనుమతి పొందిన ఏజంట్లు ద్వారాగాని తీసుకొనవలెను. టెండరు డాకుమెంట్లను తాము ఈ ఆఫీసు నుండి స్వయముగా తీసుకొని గలవని టెండరర్లు ప్రత్యేకముగ తమ దరఖాస్తులలో పేర్కొనవలెను. లేని యెడల వాటిని సాధారణ టపాలో పంపెదరు. టెండరు డాకుమెంటు బట్వాడాలో జరుగు జాప్యములకు, నష్టములకు సూపరింటెండింగ్ ఇంజినీరు, ఎస్. ఎస్. సి. సర్కిల్, ఒంగోలువారు బాధ్యులు కారు.

2. టెండరు డాకుమెంట్లు జరీదు ఎట్టి పరిస్థితులలో తిరిగి యివ్వరు.

3. టెండరు డాకుమెంట్లతోపాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్‌ను కూడా తప్పక జతపర్చవలెను.

4. ఆసక్తిగల టెండరర్లు తాము I నుండి III లో ఏ తరగతికి చెందిన కాంట్రాక్టర్లయితి, రోజువారి నిర్వహించిన పనుల వివరములను తెలియ జేయవలెను.

5. రు. 50000లను చీఫ్ ఇంజినీర్ ఎస్. ఎస్. కెనాల్స్‌వారి వద్ద డిపాజిట్టు చేసి యున్న కంట్రాక్టర్లు కన్నుమరుగు అర్హతగలిగి, ధరావత్తులో 2/5 వంతు మాత్రమే చెల్లించ వచ్చును.

6. ఏ కారణము తెలియజేయకనే ఏ టెండరును గాని లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు సూపరింటెండింగ్ ఇంజినీర్, ఎస్. ఎస్. కెనాల్స్ సర్కిల్, ఒంగోలువారు హక్కు కలిగియున్నారు.

7. నిజయము పాడిన టెండరరు కొత్త నిబంధనల మేరకు తమ పనులుగాను అర్హతగల ఒక సాంకేతిక ప్రతినిధిని నియమించ వలెను.

ఒంగోలు, తేది: 7—11—71 } (సం.) పి. వెంకటపతిరాజు, సూపరింటెండింగ్ ఇంజినీర్.

అంధత్వ నివారణకృషి

(1వ పేజీ తరువాయి)

ఇంకా హెచ్చుగా పనిచేస్తుందని, పోషక పదార్థాలు తక్కువ అవసరంవల్ల, సులభంగా ఏ విటమిన్ లోపంవల్ల ఈ వ్యాధి పెరుగుతున్నదని అన్నారు.

దేశంలో అంధులను గూర్చి ఇప్పుడు తెలిసే అంచనాలు ఒట్టి ఊహగా నాకేమనిపిస్తుంది. అవాళ తెక్కలతోపాటు అంధుల తెక్కలు కూడా సేకరించవలసియున్నదని తాను రెండు సార్లు ప్రయత్నించి విఫలమైనానని, ఆయన తెలిపారు. 1981 లోపైన ఈ తెక్కలు సరిగా సేకరించవలసియున్నదని యాదాలని ఆయన కోరారు. గ్రామీణులకుకూడా నేత్ర వైద్యుల సహాయం అందుబాటులోనికి రావలసియున్నదని ఆయన అన్నారు.

వైద్య శాఖా మంత్రి శ్రీ ఇబ్రహీంఅలీ అన్సారీ సమావేశ సూచకోపన్యాసం చేశారు. వైద్యశాఖా డైరెక్టర్ డాక్టర్ రమేష్ పాయ్ విజ్ఞానశాస్త్ర ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ జాన్ అభినందనలు తెలిపారు. తరువాత నేత్ర వైద్యుల శాస్త్ర విజ్ఞాన ప్రసంగాలు కొనసాగాయి.

వైద్యం

దీర్ఘరోగులకు ఉత్తమవైద్యం

హస్తప్రయోగం, అంగము చిన్నదగుట, అపసరకాలమందు అనులుప్తి, ఖర్చుసమ్మతము పురుషత్వము, ఉబ్బసము, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపులో నొప్పి, చెవుడు పోస్టు ద్వారా కూడా సమ్మకంగా బాగు చేయబడును. డా: పి. కుమారస్వామి దేవర, (లావెల్) బంగళాలోడ్, చెన్నై, పిన్: 551. బ్రాంచి: 9. డి. బాల్‌స్ట్రీట్, మద్రాసు—17.

మరణము

మ్లేలవరపు గౌతమి

జననం: 1917 మరణం 7—11—71

గుంటూరులో వారి స్వగృహమందు దివంగతులైరి. ఇట్లు

సూర్యప్రకాశరావు (భర్త)

శేషశాయి, గోవిందరాజులు, రమణప్రసాద్, శారద, సరళ, లలిత.

మదనపల్లె ముసిసిపాలిటి

ప్రకటన

మదనపల్లె పురపాలక సంఘమువారు తమ తీర్మానము నెం. 680 మరియు 681 తేది 8.11.71 లో తలపెట్టిన మంచినీటి సరఫరా పథకమునకు గాను ఆంధ్రప్రభుత్వము నుండి రూ. 1 లక్ష రూపాయలు, జీవిత బీమా సంస్థనుండి రూ. 2 లక్షలు (రెండులక్షల రూపాయలు), ఋణము తీసుకొనుటకు తీర్మానించి యున్నారు.

పై ఋణమును యీ కాన్సిలు స్వీకరించుటకు ఎవ్వరికైనను ఆక్షేపణ యుండిన యీ ప్రకటన చేసిన 7 దినములలోగా మదనపల్లె పురపాలక సంఘ కమిషనరు వారికి గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారికి గాని వ్రాతమూలముగా తెలుపుకొన వచ్చును.

పురపాలకసంఘము మదనపల్లె. 9.11.71 } S.V. అప్పారావు. కమీషనరు.

పదోన్నతి

తేది 1—11—1971 నాటి నుండి అమలునకు వచ్చిన దక్షిణ రైల్వే పైన్ రూటల్ నందు గల నెం 41 టైపు రూటల్ నకు యీ క్రింది విధముగా నవరణలు చేయబడినవి.

పేజి XXVI: పుట్‌నోట్సు మార్కులు '4' మరియు '*' యీ క్రింది విధముగా చదువుకొన వలెను.

4: 16 అన్ సోమ మరియు బుధవారము లందు న్యూఢిల్లీ నుండి ఏ. సి. ఎక్సు ప్రెస్‌గా బయలుదేరును.

*: 15 డౌన్ సోమ మరియు శని వారములందు మద్రాస్ పండి ఏ. సి. ఎక్సుప్రెస్‌గా బయలుదేరును.

పేజి 1 (అయిలము 2—ii)

పేజి 10 (టేబుల్—4)

మరల తెలియ జేయు వరకు తాత్కాలికపు యేర్పాటుగా మద్రాస్— హావుడా మెయిలు బండ్లు నెం. 4 మరియు 3 నెంబరుతో నడుపబడును. పాస్టిక్ సీట్ కండిషన్డ్ కోచ్ ప్రతిదినము గాక యీ క్రింద తెలుపబడినట్లు వారములో 3 దినములు మాత్రమే నడుపబడగలదు.

నెం: 4 మెయిలు — మద్రాసు పైపు మండే సోమ—గురు— శనివారములు

నెం: 3 మెయిలు — హావుడా పైపు మండే మంగళ—గురు— శనివారములు.

మద్రాసు, 9.11.1971 | చీఫ్ ఆపరేటింగ్, సూపరింటెండెంటు.

Pub—4/II/A/2/353

తూర్పు బెంగాల్‌లో ఉప ఎన్నికలు

భుట్టో ఖండన: కొత్త ప్రభుత్వం ఏర్పాటైతే తాము పడగొడతామని హెచ్చరిక

భారత్, రష్యాల ప్రగాఢ స్నేహానికి చిహ్నమే శాంతి ఒప్పందం

ఉపముఖ్యమంత్రి బి.వి., మాస్కో డిప్యూటీమేయర్ ఒరోనినా ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13: భారత సోవియట్ రష్యాల మైత్రి ఒప్పందం శాంతి కాముక దేశాలకు ఆశ్చర్యమైన సంతోషాన్ని కలిగించిందని మొన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

భారత్—రష్యాల శాంతిఒప్పందంప్రాముఖ్యత భారత దేశంలో పర్యటిస్తున్న సోవియట్ ప్రతినిధివర్గ సభ్యుల గౌరవార్థం భారత—సోవియట్ సాంస్కృతిక సంఘం రాష్ట్ర విభాగంవారు ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో అతిథులకు ఉపముఖ్యమంత్రి స్వాగతం పలుకుతూ, పాకిస్తాన్ యుద్ధ జెదిరింపులు ముమ్మరంగాఉన్న తరుణంలో ఈ శాంతి ఒప్పందం కుదిరడం భారత ప్రజలకు ప్రగాఢమైన ఉపశమనం కలిగించిందన్నారు. భారత, రష్యాల మధ్య అనాదిగావస్తున్న స్నేహం, సౌభ్రాతృత్వం, ప్రేమలకు నిదర్శనమే ఈ ఒప్పందమని ఆయన అభివర్ణించారు. సభకు భారత రష్యా సాంస్కృతిక సంఘ నగరశాఖ అధ్యక్షులు శ్రీ మనోహరరాజు సాల్వేన అధ్యక్షత వహించారు.

భారత—రష్యాల మైత్రి దినదినాభివృద్ధి పొంది ఇరుదేశాల ఆర్థిక సామాజిక, సాంస్కృతిక పారిశ్రామిక వ్యాపారాభివృద్ధికి దోహదం కాగలదని శ్రీ సుబ్బారెడ్డి ఆశించారు.

తాము సోవియట్ రష్యా సాంస్కృతిక సంఘ అధ్యక్షులుగా పూర్వం మాదిరిగానే కృషి చేస్తాం దుకు వస్తామని. తాము ప్రస్తుతం నూతన పదవిలో చేరినప్పటికీ, ఈ కార్యక్రమంలో ఎలాంటి లోపమును రానీయమని ఆయన చెప్పారు.

హాస్కో నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి ఎ. ఒరోనినా. మాస్కోలోని లితువేనియా మంత్రివర్గ శాశ్వత సభ్యులు శ్రీ ఎస్.ఎస్. యూరుసెలిమస్. లితువేనియాలోని గౌరవపౌరుడు శ్రీ ఎ. కె. దేవిదాస్, ఈ సమావేశాన్ని అందుకున్నారు.

రష్యాలో భారత రష్యా సాంస్కృతిక సంఘ ఉపాధ్యక్షురాలు, మాస్కోనగర ఉపమేయర్ శ్రీమతి ఒరోనినా సమస్యానిమిత్తమాధానమిస్తూ భారత, సోవియట్ ప్రజల మధ్య ఆనాదిగా నెలకొని ఉన్న ప్రగాఢమైన స్నేహానికి చిహ్నమే యీ శాంతి ఒప్పందం అని అన్నారు. ఉభయ దేశాల మధ్య శాంతి, సౌహార్దం, వ్యాపార పరిణత అభివృద్ధిగలవనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. శాంతి ఒప్పందం గురించి నవంబర్ నెలలో ఇరు దేశాలలోను ఇలాంటి సభలు, సమావేశాలు జరగుతున్నాయని ఆమె చెప్పారు. శ్రీమతి గాంధి రష్యా ప్రజల హృదయాలలో భారత, రష్యాల మైత్రిని శాశ్వతంగా నిలిపారని ఆమె అన్నారు.

పిడతల రంగారెడ్డి

శాసనమండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రసంగిస్తూ ఈ శాంతి ఒప్పందం ఒక చారిత్రాత్మకమైన ఒప్పందం అన్నారు, ప్రపంచ శాంతి కాముక దేశాలు ఇలాంటి శాంతి ఒప్పందాలు కుదుర్చుకొని ప్రపంచ శాంతిని పరిరక్షించాలని ఆయన కోరారు. బంగ్లాదేశ్‌పై భారత సైన్యాలు ఒక్క రష్యా పూర్తిగా సమర్థించిందనీ, రష్యా భావనాలు భారత ప్రజలకు ఆశాజ్యోతిగా కనిపిస్తున్నాయనీ, ఇరుదేశాల మైత్రి శాశ్వతంగా నిలవాలనీ ఆయన చెప్పారు.

తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ పాస్లీనా భారత, రష్యాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని శ్లాఘించారు.

ప్రతినిధి వర్గానికి రాష్ట్ర భారత్—రష్యా సాంస్కృతిక సంఘం తరపున కార్యదర్శి డాక్టర్ పద్మావతి శాస్త్రి ఒక జ్ఞాపిక చిహ్నాన్ని బహూకరించారు.

శాంతి ఒప్పందాన్ని ప్రశంసిస్తూ ఆంధ్ర పండితి సభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర ప్రసంగించారు.

ప్రారంభంలో నగరంలోని అనేకసంఘాలు సమితుల తరపున అతిథులకు పుష్పమాలలు సమర్పించబడినవి. భారత్—రష్యా జాతీయ గీతాల తరువాత సభ ముగిసింది.

కరాచీ, నవంబరు 13: తూర్పు పాకిస్తాన్‌లో నవ్య నెలలో జరుగనున్న ఉప ఎన్నికలలో ఎన్నికైనవారిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం జరిగితే తాము ప్రభుత్వాన్ని 40 రోజుల గడువులో తమ పార్టీ పడగొట్టగలదని పీపుల్సు పార్టీ నాయకుడు శ్రీ జుల్‌ఫికర్‌అలీభుట్టో హెచ్చరించారు.

అవామి లీగ్‌ను బహిష్కరించినందున జాతీయ అసెంబ్లీకు చెందిన 78 స్థానాలలో (తూర్పు పాకిస్తాన్) వచ్చే నెలలో ఉప ఎన్నికలు జరుగుతున్నవి.

ఈ ఎన్నికలలో పోటీ చేయడానికి ఆరు మితవాద పార్టీలు జట్టు సంఘటనగా ఏర్పడినవి.

గత ఏడాది డిసెంబరులో జరిగిన ఎన్నికలలో నేషనల్ అసెంబ్లీకి నాయకత్వాన గల అవామీ లీగ్ 160 స్థానాలలో గెలిచి మెజారిటీ సంపాదించింది. పీపుల్సు పార్టీ పశ్చిమ పాకిస్తాన్‌లో 80 స్థానాలలో గెలిచింది.

భుట్టో గత వారంలో పెకింగ్ వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత పశ్చిమ పాకిస్తాన్‌లో పర్యటన జరిపారు.

పాకిస్తాన్‌లో ప్రజాప్రభుత్వం ఏర్పడే వరకు భారత ప్రధాని వేచి ఉండాలని పాక్‌లోని ప్రజాప్రభుత్వంలో ఆమె సంప్రతింపులు జరపాలని, ఇలా జరుగని పక్షంలో తాము యుద్ధానికి సిద్ధమేనని భుట్టో అన్నారు.

ఇటలీ రాజధాని లోమ్‌లో పాక్ ప్రభుత్వ అధికారి ఒకరు మాట్లాడుతూ తూర్పు బెంగాల్‌లో తుఫాను అంతర్యుద్ధం జాబులు వచ్చినప్పటికీ ఆహార ధాన్యాల సరఫరా పరిస్థితి అదుపులోనే ఉందని ఆహార పరిస్థితి అధ్వాన్నమన్నట్లు చేయబడుతున్న ప్రచారం పూర్తి అబద్ధమని చెప్పారు.

—:o:—

జాతీయ బాల సాహిత్య పోటీ: బాల ప్రపంచం పుస్తకానికి బహుమతి

న్యూఢిల్లీ, నవంబరు 13: బాలసాహిత్యంలో 1970 సంవత్సరానికి సంబంధించి జాతీయ స్థాయిన జరిగిన పోటీలో 13 పుస్తకాలకు బహుమతులు యివ్వబడ్డాయి. మిగిలిన రెండు బహుమతులు తర్వాత ప్రకటించబడతాయి.

తెలుగులో శ్రీ ఎం. సూర్యనారాయణ వ్రాసిన బాలప్రపంచం అన్న గ్రంథానికి బహుమతి లభించింది.

కలకత్తాలోని కాంగ్రెస్ భవనం

కొత్త కాంగ్రెస్‌కు ఎప్పగింత: సిద్ధార్థ శంకర్‌రే విజ్ఞప్తి

కలకత్తా, నవంబరు 13: అసమరంలో పుట్టిన విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చేయడం కోసం కాంగ్రెస్ భవన్‌నుకొత్త కాంగ్రెస్‌కు అప్పగించవలసినదని, పశ్చిమ బెంగాల్ వ్యవహారాల కేంద్ర మంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రే సంస్థా కాంగ్రెస్‌ను కోరారు.

ఇక్కడ పుట్టిన విశాలమైన కాంగ్రెస్‌భవన్ పార్టీలో చీలిక వచ్చినప్పటినుంచి సంస్థా కాంగ్రెస్ అదీనంలో వున్నది.

ఒరిస్సాకు కేంద్ర సహాయం

రాష్ట్రపతి గిరి హామీ

న్యూఢిల్లీ, నవంబరు 13: ఒరిస్సాలో తుఫానువల్ల సంభవించిన వినాశనానికి రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేస్తూ, ఈ పరిస్థితిని అరికట్టేందుకు అందరూ తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

కటక్ రేడియో స్టేషన్ ద్వారా శ్రీ గిరి సూచించారు ప్రజల జీవితాలు నిలబడేందుకు స్వల్ప, దీర్ఘకాల చర్యలను తీసికోవాలని కోరారు.

ఈ పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చి, కేంద్రం నుంచి అవసరమైన సహాయం తప్పక అందగలదని రాష్ట్రపతి హామీ ఇచ్చారు.

ఈ పరిస్థితి చాలా దారుణంగా ఉన్నదంటే ఇది ప్రపంచ దేశాల దృష్టిలో కూడా పడిందన్నారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం ఎంతో ఎక్కువగా జరిగాయనీ, ఈ రాష్ట్ర ప్రజలు మాత్రమే కాక, దేశంలోని ఇతర ప్రాంతాలవారుకూడా సహాయపడితేనే, యీ రాష్ట్ర ప్రజలకు పునరావాసం కలిగించేలా చిక్కులుతప్పవన్నారు.

కలకత్తాలోని కాంగ్రెస్ భవనం

కొత్త కాంగ్రెస్‌కు ఎప్పగింత: సిద్ధార్థ శంకర్‌రే విజ్ఞప్తి

కలకత్తా, నవంబరు 13: అసమరంలో పుట్టిన విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చేయడం కోసం కాంగ్రెస్ భవన్‌నుకొత్త కాంగ్రెస్‌కు అప్పగించవలసినదని, పశ్చిమ బెంగాల్ వ్యవహారాల కేంద్ర మంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రే సంస్థా కాంగ్రెస్‌ను కోరారు.

ఇక్కడ పుట్టిన విశాలమైన కాంగ్రెస్‌భవన్ పార్టీలో చీలిక వచ్చినప్పటినుంచి సంస్థా కాంగ్రెస్ అదీనంలో వున్నది.

బియ్యం పంపిణీలో అవకతవకల నివారణకు కార్డుల పద్ధతి

పరిశీలనకు మంత్రి సుబ్బారాయుడు అంగీకారం: పంచాయతీసంస్థల కర్తవ్యంపై బసిరెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: గ్రామాలల్లో ప్రాథమిక విద్యాబోధన పరిస్థితిని మెరుగు పర్చడానికి పంచాయతీరాజ్య సంస్థల అధినేతలు కృషి చెయ్యాలని, రాష్ట్ర మధ్యతరహా నీటి పనులు, న్యాయశాఖ మంత్రి శ్రీ బసిరెడ్డి కడప పంచాయతి సమితి సమావేశంలో ప్రసంగిస్తూ కోరారు.

రాయలసీమకు సంబంధించిన మధ్యతరహా నీటిపారుదల పథకాలలో అంచనాలు సిద్ధపరచబడిన వాటిని వెంటనే చేపట్టడం జరుగుతుందని, మిగతా ప్రాజెక్టుల పర్యే జరుగుతుందని ఆయన చెప్పారు.

కడప జిల్లాలో అనావృష్టి పరిస్థితులను గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో సహాయ కార్యక్రమాల ప్రగతి పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను త్వరితంగా అమలు జరుపుతున్నందుకు ఆయన జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. క్షామ నివారణ చర్యలకై యివ్వబడిన గ్రాంటులు గ్రామాలలో లాభదాయకంగా ఖర్చు పెట్టబడేలా చూడాలని ఆయన కోరారు.

పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ప్రసంగిస్తూ ఈ ఏడాది ప్రజలకు పంపిణీ చెయ్యడం కోసం బయటి నుంచి 40 వేల టన్నుల ఆహార ధాన్యాలుతెప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనిచెప్పారు అత్యవసరంలో పుట్టవారికి సహాయపడడం కోసమే చౌక బియ్యం పంపిణీ జరుగుతున్నదనీ అందువల్ల చౌకధరల దుకాణాలను యింతో ధికంగా తెరవే అవకాశం లేదని ఆయన అన్నారు. అయితే బియ్యం పంపిణీలో అవకతవకల నివారణకు కార్డు పద్ధతిని ప్రవేశ పెట్టే అవకాశాలనుపరిశీలించడానికి ఆయన అంగీకరించారు.

ఆ తర్వాత యిద్దరు మంత్రులకు రాజంపేట, కోడూరు సమితుల్లో హామీ పథకాలు సమర్పించబడ్డాయి. తాగునీటి పథకాలు వాగేటికొండ రిజర్వాయర్ పథకం, నందిరేవు ప్రాజెక్టు, రాజంపేట నుంచి నెల్లూరుకు రోడ్డు నిర్మాణం చేయాలని వీటి వివరాలు మంత్రిని ఈ సమయాలలో కోరడం జరుగుతుంది ఈ కరికలను సానుభూతితో పరిశీలించాలని మంత్రి హామీ యిచ్చారు.

గత మంగళవారం వాడు కడప పురపాలక సంఘం చేపిన పౌరసన్మానానికి మంత్రి శ్రీ బసిరెడ్డి బదులు చెబుతూ, రాష్ట్ర అర్థిక పరిస్థితి విషమంగా వున్నదనిన పంచాయతీ రాజ్య సంస్థలు, పురపాలక సంఘాలు అదనపు గ్రాంట్లకై ఒత్తిడి చేయరాదని చెప్పారు. పౌరుగు దేశంలో యుద్ధం రాగల ప్రమాదం వున్నదనిన, బంగ్లాదేశ్ శరణార్థులు ప్రవాహాలలా వచ్చి పడుతున్నందున పొదుపుగా వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను నిలిచి, ప్రధానికి హృదయపూర్వకమైన మద్దతు నివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కడప పట్టణంలో మంచి పీటి పథకం నిర్వహణకు యింతోధికంగా గ్రాంట్లు మంజూరు చేయడానికి మంత్రి అంగీకరించారు.

ఇదే సభలో పౌర సరఫరాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడుకు కూడా పౌరసన్మానం జరిగింది. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమకు నిధుల కేటాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం, ప్రణాళిక సంఘం కొన్ని దృష్టిలోనికి అవలంబించాలని ఆయన కోరారు. విధుల కేటాయింపు విషయంలో ప్రాంతం అభివృద్ధిని కొలమానంగా తీసుకోవాలని ఆయన చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ జి. తిమ్మారెడ్డి జిల్లా పరిషత్ చేపట్టిన వివిధ కార్యకలాపాలను వివరించారు.

తూర్పుగోదావరిలో హెచ్చు చౌక బియ్యం డిపోలు: పరిషత్ విజ్ఞప్తి

ఇంజినీరింగ్ సిబ్బంది బదిలీల వల్ల సహాయ కార్యక్రమాలు దెబ్బతింటున్నట్లు అధ్యక్షుని వెల్లడి

రాజమండ్రి, నవంబర్ 13: నేడువారు, మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్న దృష్ట్యా, చౌక బియ్యం దుకాణాలను పెంచాల్సే విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయవలసినదిగా ముఖ్యమంత్రిని కోరుతూ తూర్పు గోదావరి జిల్లా పరిషత్ తీర్మానించింది.

ఈ పరిషత్ సమావేశానికి అధ్యక్షులు శ్రీ ఎస్. పి. బి. సి. బి. కె. సత్యనారాయణ రావు అధ్యక్షత వహించారు.

విద్యార్థుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని శాసనసభ్యులను ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ తీర్మానాన్ని శ్రీ సి. వి. కె. రావు ప్రతిపాదించగా, శ్రీ వి. ఆర్. చౌదరి బలపరిచారు.

అధ్యక్షులు మాట్లాడుతూ ఇంజినీరింగ్ సిబ్బంది తరచు బదిలీ అవుతున్న కారణంగా దుర్భిక్ష సహాయ కార్యక్రమాల క్రింద ముమ్మరి ఉత్పత్తి పథకం క్రింద పనులను చేసే పేరులేకపోతుందనీ, ఉద్యోగాలకు అవకాశం చూపాలన్న ప్రధాన ఉద్దేశం దెబ్బతింటున్నదనీ చెప్పారు.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ, చెరువుల గట్టు, రోడ్లు మరమ్మతులు మరి కొన్నిట్లో సహాయ కార్యక్రమాల నిమిత్తమే పి. డబ్ల్యు. డి. వారు సరాలలో పూర్తి చేయాలని కోరారు. శ్రీ వి. సోమరాజు మాట్లాడుతూ నిరుద్యోగులు తయారు చేసిన విధానాన్ని పరిశీలిస్తూ, దీనిలోని పనులలో సభ్యులకు స్పష్టంగా అర్థమయ్యేటట్లు ఉండాలన్నారు. (స్వ. వి.)

ఈనెల 15న ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

హైదరాబాద్, నవంబరు 13: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నవంబరు 15న న్యూఢిల్లీ బయలుదేరి వెడతారు. ఆస్థానపై శ్రీ విశ్వనాథ సత్యనారాయణకు జ్ఞానపీఠం అవార్డు బహూకరణ సందర్భంగా జరిగే సభకు ముఖ్యమంత్రి హాజరవుతారు. ముఖ్యమంత్రి నవంబరు 18వ తేదీ ఉదయం హైదరాబాద్ తిరిగి వస్తారు.

వరంగల్, గుంటూర్లలో విశ్వవిద్యాలయాల స్థాపన

ముఖ్యమంత్రి శ్రీ పి. వి.

తూర్పు బెంగాల్ సమస్యకు రాజకీయ పరిష్కారం ముఖ్యం

ప్రధాని శ్రీమతి గాంధి పర్యటించిన ఆరు దేశాల నాయకుల దృఢ వైఖరి

బాన్, నవంబర్ 13 : తూర్పుబెంగాలులో ప్రజలచేత ఎన్నికయిన ప్రతినిధులతో చర్చల ద్వారా అక్కడి సమస్యకు ఒక రాజకీయ పరిష్కారం కొనుగొనక పోతే భారత ఉపఖండంలో ఉద్రిక్తత తగ్గదనీ, బ్రతతదేశానికి పారిపోయిన 90 లక్షల మంది శరణార్థులు తిరిగి స్వదేశానికి రాజాలరనీ కూడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సందర్శించిన ఆరు దేశాలు బెల్జియం, ఆస్ట్రియా, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, పశ్చిమజర్మనీల నాయకులు అంగీకరించారని ప్రధాని వెంట బెల్జియ పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి సేతు రామన్ తెలియజేస్తున్నారు.

ఆయా దేశాల నాయకులతో తాము జరిపిన చర్చల ఫలితంగా ఇప్పుడు ఈ దేశాల నాయకులలో తూర్పుబెంగాలు పరిస్థితి గురించి, భారత ఉపఖండంలో పరిస్థితి గురించి మరింతగా యదార్థ విషయాలు అవగాహన పెరిగింద శ్రీమతి ఇందిరాగాంధి సంతృప్తి చెందారు.

భారత ఉపఖండంలో పరిస్థితి గురించి విదేశాలలో సరవగాహన పెంపొందించటం తప్ప శ్రీమతి గాంధి తమ విదేశ పర్యటనకు స్పష్టమైన లక్ష్యం ఏదీ నిర్ణయించుకోలేదు. ప్రధాని జరిపిన పర్యటన ఒక రాజకీయ పర్యటనకాకపోయినప్పటికీ, బంగ్లాదేశ్ సమస్య మిగిలిన సమస్యలను వెనుకకు నెట్టింది.

విదేశీ సహాయం లభించినా లభించక పోయినా, భారతదేశ ప్రజలు సమైక్యంగా తమ స్వాతంత్ర్యాన్ని భద్రతను రక్షించుకోగలరన్న నమ్మకం ప్రధాని పర్యటన వలన విదేశాలలో కలిగింది.

భారత ఉపఖండంలో ఉద్రిక్తతలను తొలగించడానికి తూర్పు బెంగాల్‌లో సంఘర్షణకు మూలకారణాన్ని పరిష్కరించాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్, బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ అంగీకరించినట్లు తెలియ వచ్చినప్పటికీ, ఆ విషయాన్ని బహిరంగంగా ప్రస్తావించడానికి వారు వెనుకాడారు.

షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను విడుదలచేసి ఆయనతో చర్చలు జరుపవలసిందిగా జనరల్ యూహ్యాఖాన్‌కు పన్న చెప్పగలమన్న నమ్మకం బ్రిటన్, అమెరికాల రెంటికీలేదు. అనామీలీగ్‌లో ఆమోదనీయులైన ఇతర నాయకులతో జనరల్ యూహ్యాఖాన్ ప్రాథమిక చర్చలు జరుపవచ్చునని, ఆ చర్చలు పరిష్కారానికి దారి తీయవచ్చునని అవి భావిస్తున్నట్లు కనిపిస్తాయి.

ప్రధాన మంత్రి సందర్శించిన జేశాలేవీ కూడా తూర్పు బెంగాల్ స్వతంత్ర బంగ్లాదేశ్ రాజ్యంగా అవతరించే అవకాశాన్ని అధికారికంగా ఆమోదించకపోయినప్పటికీ, సైమస్యాలు, విద్వేషం ఇంత తీవ్రంగా పొడుకుపోయినప్పుడు స్వాతంత్ర్యం వినా మరే ఇతర పరిష్కారం ఆచరణ సాధ్యం కాదన్న శ్రీమతి గాంధి అభిప్రాయంతో ప్రభుత్వ నాయకులు, అధికారులు, పలుకుబడి కలిగిన ప్రముఖులు అంగీకరించే సూచన కనిపించింది. అయినప్పటికీ, తూర్పు బెంగాలుకు సాధ్యమైనంత ఎక్కువ స్వయం నిర్ణయాధికారం లభింపజేస్తూ, అది పాకిస్తాన్‌లో అంతర్భాగంగా ఉండే విధంగా ఆ సమస్యను పరిష్కరించాలని వారు ఇప్పటికీ భావిస్తున్నారు.

ద్విపక్ష సంబంధాల దృష్ట్యా చూచినట్లయితే, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సులలో శ్రీమతి గాంధి జరిపిన పర్యటనకు ప్రాధాన్యం కనిపిస్తోంది. ఆర్థిక రంగంలో అనేక విధాల భారతదేశంతో సహకరించడానికి ఈ రెండు దేశాలు సంసిద్ధత వ్యక్తంచేశాయి. బ్రిటన్ యూరోపు ఆర్థిక వ్యవస్థలో చేరడంతో నిమిత్తం లేకుండా భారతదేశం వాణిజ్య ప్రయోజనాలను వృద్ధిపరచుకునేందుకు ఆ వ్యవస్థతో ఒప్పందాలు కుదుర్చుకొనడానికి ప్రయత్నిస్తున్నది. ఈ విషయంలో తాము తోడ్పడగలమని పశ్చిమజర్మనీ ప్రధాని శ్రీ బ్రాంట్, ఫ్రెంచి ప్రధాని శ్రీ జాక్వ్‌చబన్-డెల్మాస్ శ్రీమతి గాంధికి హామీ ఇచ్చారు.

ద్రవ్య విధానం సుస్థిరమైనదిగా ఉండాలనీ, ప్రపంచ వాణిజ్యం స్వేచ్ఛగా జరుగాలనీ భారతదేశం పడుతున్న ఆదుర్దాను శ్రీ బ్రాంట్ గ్రహించారు. ప్రపంచ వ్యాపారంలో పోటీకి

(8 వ కాలం తరువాయి)

నం జమ్మూకు వైరుతి దిశగా 12 కిలోమీటర్ల దూరములో ఉన్న సాంబా, మిరాన్ సాహెబ్ ప్రాంతాలపైగా సాగింది.

భారతీయ విమాన విధ్వంసక శతఘ్నులు ఆ విమానాలపై కాల్పులు జరిపాయి కాని ఆ విమానాలు శతఘ్ని గుండ్ల దెబ్బకు గురి అయినవో లేవో తెలియలేదు.

మూడో విమానం ఆఖ్నూర్‌కు 32 కిలోమీటర్ల దూరంలో యుద్ధవిరమణ రేఖని దాటివచ్చి కొద్ది నిముషాల తరువాత మరుకకు తిరిగి వెళ్లిపోయింది.

తూర్పు రంగంలో కూడా పాకిస్తానీ విమానం ఒకటి జెకోస్లోవేకియా సమీపంలో భారత గగనతలంలోకి రెండు నాటికల్ మైళ్ల మేరకు చొచ్చుకుని వచ్చింది. పశ్చిమ రంగంలో పాకిస్తానీ సైనిక దళాలుమొన్న భారత భూభాగంలోకి చొచ్చుకుని వచ్చాయి. తూర్పు రంగంలో భారతీయ భద్రతా దళాలపై పాక్ దళాలుమొన్న కాల్పులు జరిపాయి. మొన్న అర్ధరాత్రి వేళ పాకిస్తానీ గస్తీ దళం ఒకటి బౌన్సింగ్ రంగంలో భారత భూభాగంలోకి చొచ్చుకుని వచ్చి భద్రతా దళంపై కాల్పులు జరిపింది. భారతీయ భద్రత దళాలు ఎదురు కాల్పులు జరిపాయి.

కరీంగంజ్ ప్రాంతంపై పాక్ సేనలగుండ్లవర్షం

ఆర్గురు భారతీయుల మృతి

కరీమ్‌గంజ్, నవంబరు 13: కరీంగంజ్ కు చెందిన లాబూమొహాన్ ప్రాంతంపై నిన్న సాయంకాలంలో ముగిసిన 24 గంటల కాలంలో పాకిస్తానీ సైనికులు ఎడతెరపి లేకుండా పెద్ద ఎత్తున శతఘ్నులతో కాల్పులు జరుపడంతో పాధూ అన్న గ్రామంలో ఆర్గురు భారతీయులు మరణించారు.

గాయపడిన వారిలో నల్గురిని సిల్చార్ ఆసుపత్రిలో చేర్చారు.

పాకిస్తాన్ సైనికులు మొన్న కరీంగంజి వేపు కాల్పులు జరుపడంతో రైల్వే నాంగ్ పంకీ ఇళ్లు ధ్వంసమయినవి.

---:o:---

పాకిస్తాన్‌చే కొత్త బంకర్ల నిర్మాణం

ఫిరోజ్‌పూర్, నవంబరు 13 : పాకిస్తానీయులు తమ భూభాగంలో కొత్త బంకర్లను నిర్మించారు. వీటిలో కొన్ని సరిహద్దుస్తంభాలకు చాలా దగ్గరగా ఉన్నాయి.

ఫిరోజ్‌పూర్ రంగంలోని సరిహద్దు ప్రాంతాలలో పరటించిన పి. టి. ఐ. విలేకరి ఈ విషయాలను తెలుపుతూ లాహోర్ నుంచి కాసూర్‌వరకు పాకిస్తానీ సేనల మోహరింపు పెద్ద ఎత్తున జరిగిందనీ, లాహూర్ వద్ద ఒక కవచ దళంకూడా ఉన్నదనీ పేర్కొన్నారు.

రాజస్థాన్ సరిహద్దులో రెండు డివిజన్ల పాక్ సేన

జైపూర్, నవంబర్ 13 : రాజస్థాన్‌లో గల 1032 కిలోమీటర్ల సరిహద్దు పొడవునా పాకిస్తాన్ ప్రభుత్వము రెండు డివిజన్ల సైన్యాన్ని మోహరించజేసినదనీ ముజాహిద్‌లకు రేంజర్లకు ఆయుధాల వినియోగంలో పాక్ అధికారులు శిక్షణ ఇస్తున్నారనీ రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్ నిన్న రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

"కాంగ్రెస్" పేరు కొత్త కాంగ్రెస్‌కే వర్తింపచేయాలి

ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేయటానికి పార్టీ నాయకుల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 13: కొత్తకాంగ్రెసు పార్టీ తప్ప మరే ఇతర పార్టీగాని, వర్గంగాని భారత జాతీయ కాంగ్రెసు అన్న పేరుతో గాని, అటువంటి ఇంకో పేరుతోగాని వ్యవహరించకుండా చర్యలు తీసుకొనవలసిందిగా ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేయాలని కొత్తకాంగ్రెసు సీనియర్ నాయకులు నిన్న నిర్ణయించారు.

శ్రీ సాదిక్ అలీ నాయకత్వాన గల పార్టీతో సహా ఏ పార్టీ కూడా కాంగ్రెసుపతాకాన్నిగాని, కాడి జోడెద్దులనీ చిహ్నాన్ని గాని వాడకుండ నిరోధించడానికి అవసరమైన నాయక చర్యలు, తత్సంబంధమైన చర్యలు తీసుకొనాలని నేడుజరిగిన సీనియర్ నాయకుల సమావేశములో నిర్ణయించారు.

ఈ సమావేశానికి కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, కేంద్రమంత్రులు శ్రీ జగ్జీవన్‌రామ్, శ్రీ చవాన్, శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్, శ్రీ హెచ్. ఆర్. గోఖలే, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. శర్మ పాల్గొన్నారు.

పార్లమెంటు సభాపతులకు కృష్ణకాంత్ విజ్ఞప్తి

కొత్తకాంగ్రెసు పార్టీని మాత్రమే భారత జాతీయ కాంగ్రెసు అని కాని, కాంగ్రెసు అనిగాని వ్యవహరించాలని లోక్‌సభ సభాపతికీ, రాజ్యసభ అధ్యక్షుడికీ పార్లమెంటు కొత్తకాంగ్రెసు పార్టీ కార్యదర్శి శ్రీ కృష్ణకాంత్ నిన్న విజ్ఞప్తి చేశారు.

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా శ్రీ కృష్ణకాంత్ ఈ విజ్ఞప్తి చేస్తూ పార్లమెంటులో ఏ ఇతర వర్గమూ కాంగ్రెసుగా వ్యవహరించబడరాదని ఆయన కోరారు.

5 గురు పాక్ సైనికుల హతం

ఎదురు కాల్పులలో

క్రిష్ణనగర్, నవంబర్ 13 : నిన్న ఉదయం నాడియాజిల్లాలో బన్‌పూర్ సమీపములో సరిహద్దు వద్ద పాకిస్తానీ సైన్యానికి భారత సరిహద్దు భద్రతా దళానికి మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పులలో అయిదుగురు పాకిస్తానీ సైనికులు మరణించారు. పాకిస్తానీ సైన్యం గత రాత్రి ఈ ప్రాంతంపై గుండ్ల వర్షాన్ని కురిపించింది. భారత సరిహద్దు భద్రతాదళం సకాలంలో ఎదురు చర్య తీసుకున్నాయి. ఇదిలా ఉండగా సికర్‌పూర్ సరిహద్దులో పాకిస్తానీ దళాలకు భారత సరిహద్దు భద్రతా దళాలకు మధ్య మొన్న మధ్యాహ్నం పెద్ద ఎత్తున ప్రారంభమైన కాల్పులు నిన్న కూడ కొనసాగాయి. ప్రాణనష్టం గురించి ఇంతవరకు వార్తలు అందలేదు.

ధరల స్థిరీకరణకు తగు చర్యలు

రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధానిఆదేశం

బెంగుళూరు, నవంబరు 13: ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకొన వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కోరారు.

నిన్న రాత్రి యిక్కడ సమాకార వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర ప్రసంగిస్తూ ఈ విషయం తెలిపారు.

దేశం ఎదర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని ఆసరాగా తీసుకుని కొందరుంది ధరలను పెంచే అవకాశం వున్నట్లు తమకు వ్రాసిన లేఖలో ప్రధాని హెచ్చరించినట్లు శ్రీ ధర్మవీర అన్నారు.

పార్లమెంట్ శీతాకాల సమావేశ కార్యక్రమం

ప్రభుత్వంచే ఖరారు

న్యూఢిల్లీ, నవంబరు 13: పార్లమెంటు శీతాకాల సమావేశానికి సంబంధించిన శాసన నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఖరారు చేసినట్లు తెలియ వచ్చింది.

సరిహద్దు పరిస్థితి గురించి ప్రభుత్వం ఉన్నతస్థాయిలో సమీక్ష చేసిందని కూడా తెలిసింది.

హర్తాల్ సందర్భంగా 38మందికిపోలీస్‌కస్టడి

విజయవాడ, నవంబరు 13 : నిన్న ఇక్కడ జరిగిన హర్తాల్ సందర్భములో మొన్న రాత్రి 38 మందిని పోలీసు అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.

హర్తాల్ ప్రశాంతంగా జరిగిపోయింది. ఎక్కడ ఏ సంఘటనా జరుగలేదు.

జమ్మూ ప్రాంతంపై పాకిస్తాన్ విమానాలు

మూడుసార్లు భారత గగనపరిధి ఉల్లంఘన

న్యూఢిల్లీ, నవంబరు 13 : పాకిస్తానీ విమానాలు నిన్న జమ్మూ ప్రాంతంలో భారత గగనతలంలోకి మూడు సార్లు అక్రమంగా చొచ్చుకుని వచ్చాయని ఇక్కడ అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.

నిన్న మధ్యాహ్నం 12—30 గంటలకు సర్టాన్‌కోట సమీపంలోని మదోపూర్ వంతెన ప్రాంతం పైగా పాకిస్తానీ మిరేజ్ విమానం కాస్సేపు విహరించి పాకిస్తాన్ భూభాగంవైపు తిరిగి వెళ్లిపోయింది. అయితే రెండు నిముషాల తరువాత మరో పాక్ మిరేజ్ విమానం

(మిగతా 1 కాలంలో)

అమృతాంజనం

చప్పున పోగొడుతుంది!

తంబాప్పు, జలుబులు, వెబుకులు, కండరాలనొప్పి— వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. వాడగా ఉన్న లోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం కన్పిస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగులీంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం అరాలేపే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూ కూడ దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్ AM-398

శ్రీ చెలికాని వెంకటరావు

బొబ్బిలి పురపాలక అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక

బొబ్బిలి, నవంబరు 13: బొబ్బిలి పురపాలక సంఘం అధ్యక్షులుగా శ్రీ చెలికాని వెంకటరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ సలాకొండలరావు వారి పేరును ప్రతిపాదించారు. చరిత్రాత్మకమైన ఈ ఏకగ్రీవ ఎన్నికను చూడడానికి బొబ్బిలి పౌరులందరూ మున్సిపల్ ఆఫీసు వద్దకు వచ్చారు.

---:o:---

ఒరిస్సా తుపాన్ బాధితులకు 50 వేల డాలర్ల సహాయం : కెనడా ప్రభుత్వ ప్రకటన

ఒట్టావా, నవంబరు 13: ఒరిస్సా తుపాన్ బాధితుల సహాయార్థం కెనడా ప్రభుత్వం 50 వేల డాలర్ల నగదు సహాయాన్ని ప్రకటించింది. కెనడా రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా యీ నగదు విరాళం మందులు ముప్పగుఅత్యవసర వస్తువుల కొనుగోలు నిమిత్తం వినియోగింపబడుతున్నది.

శ్రీమతి గాంధితో చర్చలు దృష్టిలోపెట్టుకునేపాక్ అధ్యక్షునికి బ్రాంట్ లేఖ

పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

బాన్, నవంబర్ 13 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో తాము జరిపిన చర్చలను దృష్టిలో పెట్టుకుని పశ్చిమ జర్మనీ చాన్సలర్ విల్లీబ్రాంట్ పాక్ అధ్యక్షుడు యూహ్యాఖాన్‌కు లేఖ వ్రాయగలరని పశ్చిమజర్మనీ ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

పోయినవారము జనరల్ యూహ్యాఖాన్ వ్రాసిన లేఖకు సమాధానంగా శ్రీ బ్రాంట్ తమ లేఖ వ్రాయగలరని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. అయితే శ్రీ బ్రాంట్ తమ లేఖలో ఎట్టి విజ్ఞప్తిని చేయబోరనీ, మధ్యవర్తిత్వ ప్రతిపాదన చేయబోరనీ కూడా ఆయన అన్నారు.

రాయలసీమవారి ఉదాసీనతవల్ల ఆంధ్రలో అభివృద్ధి కార్యక్రమాలు

—మంత్రి శ్రీ బసిరెడ్డి వివరణ

(స్వకీయ విలేఖరి)

పొద్దుటూరు, నవంబరు 13: రాయలసీమ ప్రజల ఉదాసీనత వల్ల శ్రీబాగ్ ఒడంబడికకు భిన్నంగా ఆంధ్ర ప్రాంతంలో భారీ అభివృద్ధి కార్యక్రమాలు చేబూనడం జరిగిందని మధ్యతరహా ఇరిగేషను, న్యాయశాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి చెప్పారు. రాయలసీమకు కృష్ణా జలాలు లభ్యం కాలేదన్నారు. రాజకీయ కారణాలవల్ల సిద్ధేశ్వరం గండికోట ప్రాజెక్టు వెనుకకు నెట్టడం జరిగింది.

కడప, కర్నూలు జిల్లాల ప్రయోజనాల తీర్చడానికి శ్రీశైలం ప్రాజెక్టు నుండి కృష్ణా జలాల సమకూర్చకుండా రాయలసీమలో క్షామ నివారణ చేయాలనుకోవడం విపరీతమైన యోచనగా ఆయనపేర్కొన్నారు.

జమ్మలమడుగు సభలో ప్రసంగిస్తూ మంత్రి పై విధంగాచెప్పారు. జమ్మలమడుగు పంచాయితీ సమితి వారు సమర్పించిన సన్మాన పత్రానికి ఆయన సమాధానం చెపుతూ పై విధంగా వివరించారు.

జమ్మలమడుగు సమితి అధ్యక్షులు శ్రీ టి. పుల్లారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

జమ్మలమడుగు పంచాయితీసమితి, పురజన సంఘం, యితర సంస్థలు మంత్రి శ్రీ బసిరెడ్డి, మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడులకు పౌరపత్రాలు సమర్పించాయి.

పైలవరం ప్రాజెక్టు సత్వరం పిక్కించాలని జమ్మలమడుగులోని ప్రభుత్వడిప్పెస్సరీని అప్‌గ్రేడ్ చేయాలని, మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులు ప్రవేశపెట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో రక్షిత మంచినీటి సరఫరా సౌకర్యం సమకూర్చాలని వారు కోరారు. గ్రామాలకు విద్యుత్ సౌకర్యం సమకూర్చాలని కూడా కోరారు. చేనేత వారికి సహాయం చేయాలని, ఆహార ధాన్యాన పంపిణీ సక్రమంగాజరగాలని విన్నవించారు. పైలవరం ప్రాజెక్టు కృష్ణాజలాల తరలింపాలన్నారు.

ముఖ్యమైన ప్రాజెక్టుల విషయం పరిశీలిస్తామనీ, పైలవరం ప్రాజెక్టుపని త్వరితగతిని సాగే విధంగా చూస్తామని మంత్రి శ్రీ బసిరెడ్డి హామీ ఇచ్చారు. వీడివారిలోని అవసరమైన సందర్భాలలో శిస్తు రెమిషన్‌కు సిఫారసు చేయవలసిందిగా రెవిన్యూ డివిజనల్ అధికారులకు ఆదేశాలు యివ్వడం జరిగిందన్నారు. మున్సిఫ్ మేజిస్ట్రేట్ విధానాన్ని విమర్శిస్తూ మూడు జిల్లాలలో త్వరలో ప్రవేశ పెడతామన్నారు.

వాతావరణ పరిస్థితి అనుకూలంగా లేనందున ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల దిగుమతి చేసుకోవలసిన పరిస్థితిలో ఉన్నదని సివిల్ సప్లయిల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు చెప్పారు.

కొంతమంది సంఘ విద్రోహ శక్తులు అక్రమసిల్కులుఉంచుతున్నారని బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారని, నేరస్తులను గట్టిగా శిక్షిస్తామని అన్నారు. ఆహారధాన్యాల ధరలు ఆంధ్రలో పండే ప్రాంతాలలో తక్కువుంటాయని, దాని ఫలితాలు యితర ప్రాంతాలలో కనపడ డానికి వ్యవధి పడుతుందని అన్నారు.

ఐ. ఏ. ఎఫ్. విమానం పతనం

బఠిండా, నవంబర్ 13 : బఠిండాకు 15 మైళ్ల దూరంలో ఒక జెట్ డిటెక్షన్ విమానం భారత వైమానిక దళం విమానం ఒకటి నిన్న కూలిపోయింది.

ఆ విమానంలో ఉన్న ఒక ఒక్క ప్రయాణికుడు వింగ్ కమాండర్ జగదీశ్ చందర్ సబర్వాల్ సురక్షితంగా కిందికి దిగినట్లు తెలుస్తున్నది. పౌర, సైనిక అధికారులు ఆ ప్రాంతానికి తరలివెళ్లారు.

న్యూఢిల్లీ, నవంబరు 13 : ఇస్లామాబాద్‌లో నిన్న కుదిరిన ఒక ఒప్పందం ప్రకారము ఇండనేలోయ ప్రాజెక్టుపై పాకిస్తాన్‌కు అమెరికా ఆదనంగా 59 లక్షల డాలర్లు బుణంగా ఇవ్వనున్నట్లు పాకిస్తాన్ రేడియో నిన్న ప్రసారం చేసింది.

ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు ప్రపంచ బాంకు ద్వారా లభిస్తున్నదనీ, దీనిలో 40 శాతం మొత్తం అమెరికా ఇస్తున్నదనీ పాక్ రేడియో పేర్కొన్నది.



"ఎన్ని చెప్పండి హార్లిక్స్ పుష్టే పుష్టి"

(అంటుంది జానకి)

ఇల్లు చక్కదిద్దుకొని కుటుంబాన్ని నిర్వహించడంలో ఆనందం లేకపోలేదు. అయితే అది శ్రమతో కూడిన పని. అందుకే జానకికి కావలసినది బాగా పుష్టినిచ్చే 'హార్లిక్స్'—అదే విశిష్టమైనది. శక్తినిచ్చే మాంసకృత్తులకు, మంచి పుష్టికి ఆమె దాన్నే నమ్ముకున్నది.

పూర్తి మీగడ పాలలోను, వత్తగా వండిన గోధుమలోను గల అమూల్యమైన మాంసకృత్తుల సారంతో మంచి నత్తువ నిచ్చేది 'హార్లిక్స్'. ఇందులోని ఆరోగ్యదాయక మగు ప్రకృతి సిద్ధమైన పోషక పదార్థాలు సులభంగా జీర్ణమౌతాయి.

'హార్లిక్స్' పేరోజా కొరోజా ఆహారంలో లోపించిన పత్తువలను పూరించి అదనపు శక్తిని ఇలాన్ని చేకూర్చుతుంది. ప్రపంచ మంతటా తల్లులు 'హార్లిక్స్'నే నమ్ముకున్నారు. డాక్టర్లు కూడ సంవత్సరాలకు పైగా దీనిని సిఫారసు చేస్తున్నారు.

'హార్లిక్స్' త్రాగండి. మీరు, మీకుటుంబం ఆరోగ్యంగా స్వాస్థ్యంగా ఉండండి

'హార్లిక్స్' మంచి పుష్టికరమైనది. యదార్థమైన పుష్టిని అదనపు శక్తిని మీకు చేకూర్చుతుంది.



'హార్లిక్స్'- మంచి పుష్టికరమైనది

రిజిస్టర్ కావింప బడిన ట్రేడ్‌మార్క్

గంటలపంచాంగం

శ్రీ విరోధికృత్ సం. కార్తీక బ. ద్వాదశి

1971వ సం. నవంబరు 14 ఆదివారం
ఆది : బ. ద్వాదశి : రా. 12.33, పూర్వ : రా. 2.40, వర్జ్యం: వ. 9.06 మొదలు 10.54 వరకు.

1971వ సం. నవంబర్ 15 సోమవారం
సోమ : బ. త్రయోదశి: రా. 3.02, చిత్త తె. 5.36, వర్జ్యం: వ. 11.38 మొదలు 1.26 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. కార్తీక బ. ద్వాదశి
ఆదివారం

ప్రధానమంత్రి సంతృప్తి

— — ०:०— —

విదేశాలలో పర్యటించి ఢిల్లీకి చేరుకొన్న అనంతరం ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆ పర్యటనపై తను సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమె ఈ పర్యటనలో దాదాపు అన్ని పాశ్చాత్య రాజ్యాలను, అమెరికాను సందర్శించారు. ఆమె అమెరికాలో ఉన్నప్పుడు ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి శ్రీ మెక్‌మాహన్ కూడా అక్కడ ఉన్నారు. ఆయన కూడా ప్రధాన మంత్రి శ్రీమతి గాంధిని కలుసుకొని చర్చించారు.

ఇట్లా ఈ పర్యటనలో ప్రధాన మంత్రి ప్రపంచ నాయకులను కలుసుకొని బంగ్లాదేశ్ వ్యవహారాన్ని శరణార్థుల సమస్యను భారత ఉపఖండంలో పరిస్థితిని గూర్చి చర్చించారు. వారి అభిప్రాయాలను తెలుసుకొన్నారు. అందువల్ల ఇప్పుడు ఇచ్చట ఒకరి అభిప్రాయాలను గురించి ఒకరు అపోహలకు లోనుకావలసిన అవసరము కన్పించదు. అంతేగాక ప్రధాన మంత్రి ఈ పర్యటనలో కలుసుకొన్న వారిలో సమితి భద్రతామండలిలో శాశ్వతఉన్నసభ్యత్వంఉన్నరాజ్యాలుమూడుఉన్నాయి. అని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు. ఈదేశాలలోను ఈ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అమెరికా బ్రిటన్‌ల కన్నా ఫ్రాన్స్ భారత ప్రధాని అభిప్రాయాలకు సన్నిహితంగా ఉన్నట్లు కన్పిస్తున్నది. అనగా బాంగ్లా వ్యవహారానికి రాజకీయమైన పరిష్కార మార్గం గోచరిస్తుందన్న మాట.

ఒక విధంగా శ్రీమతి గాంధి గూడా ఇటువంటి పద్ధతికి, అనగా ప్రపంచ నాయకులు రాజకీయ పరిష్కారం ఆవశ్యకతను గురించి పాకిస్తాన్ సైనిక ప్రభుత్వానికి చెప్పడంకోసం ప్రయత్నం చేయడం వల్ల అనుకూలంగా ఉన్నట్లే కన్పిస్తుంది. ఢిల్లీలో జరిగిన పత్రికా విలేఖర్లగోష్ఠిలో ఆమె వ్యక్తం చేసిన కొన్నిఅభిప్రాయాలు ఇందుకు అనుకూలంగా ఉన్నాయి. ఈ సందర్భంలో ఆమె పశ్చిమ జర్మనీ చాన్సలర్ విల్లీబ్రాంట్, మరి కొందరు నాయకులు కలిసి అటువంటి ప్రయత్నం చేయడం బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ రకమైన సూచనకు పాకిస్తాన్ కూడా ఆమోదించగలిగితేనే, అప్పుడు ఈ పరిస్థితి కొంత మార్గంలో పడేందుకు అవకాశం ఏర్పడుతుంది. ప్రపంచ రాజ్యాల నాయకులు, సమితి కూడా ఇటువంటి ప్రయత్నాన్ని ప్రోద్బలపరచగలిగితే అది ఉత్తమంగా ఉంటుంది.

— — ०:०— —

శ్రీమతి గాంధి స్వదేశాగమనం

రాష్ట్రపతి ప్రభృతుల స్వాగతం

న్యూఢిల్లీ, నవంబరు 13: ఐరోపా, అమెరికాలలో మూడు వారాల పాటు పర్యటించిన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉదయం యిక్కడకు తిరిగి వచ్చారు.

శ్రీమతి గాంధి చిరునవ్వుతో విమానం నుంచి దిగగానే రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆమెకు స్వాగతమిచ్చి పుష్పగుచ్ఛం అందజేశారు.

ప్రధానికి స్వాగతమిచ్చిన వారిలో కేంద్ర మంత్రులు, త్రివిధ బలాధిపతులు, రష్యా ప్రతినిధులు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానాల ముఖ్యమంత్రులు, పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, సీనియర్ అధికారులు, పార్టీ సభ్యులు వున్నారు.

శ్రీమతి గాంధి వారందరినీ కలుసుకుని, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోడం జరిగిన తర్వాత పత్రికా విలేఖరులతో మాట్లాడారు.

కొద్దిసేపు విలేఖరులతో మాట్లాడవలసిందని ఒక విలేఖరి అనగా, మిమ్మల్నందర్నీ మళ్ళీ చూడడం ఆనందదాయకంగా వుంది. మీ అందరికీ శుభాకాంక్షలు అని తేలిగా ప్రధాని అన్నారు.

చండీఘర్, నవంబరు 13 : బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థం హర్యానా ప్రభుత్వం డిసెంబర్ 1 నుంచి కొత్తపన్నుల ద్వారా సాలీనా కోటి రూపాయలకు పైగా సేకరించ నున్నది.

రాష్ట్ర రాజకీయ సమీక్ష

ఆంధ్రప్రదేశ్ సమైక్యతా పరిరక్షణకు కంకణంధరించి, దీక్ష వహించిన ముఖ్యమంత్రి శ్రీ పాముల పర్తి వెంకటనరసింహారావు సమైక్యతాశంఖారావాన్ని పూరించి, ప్రజలనుతోడి తులను చేయడానికి ఈ వారం ఆంధ్రదేశ పర్యటనకు ఉపక్రమించారు. లక్ష్మీ నరసింహ మనుదేహి కరావలంబం అని శంకరాచార్య స్తుతి శ్లోకాన్ని స్మరించి, ఆత్మస్వరూపుడయిన, యాదగిరిగుట్టపై వేంచేసివున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దర్శనంతో గత గురువారం ఈ యాత్రను ఆరంభించారు. మరునాడు భద్రాద్రిపై నెలకొన్న శ్రీ సీతారామచంద్ర స్వాముల దర్శనం చేసుకొని, రామదాసు ధ్యాన మందిర ఉత్సవ సభకు అధ్యక్షత వహించి తెలుగు జాతికి స్వస్వరూప జ్ఞానాన్ని కలిగించి, భక్తి సంపన్నమైన కీర్తనలచే ఉర్రూతలూగించిన భక్తరామదాసుకు జేజేలనిపించారు. తెలంగాణా ప్రజల ఆచారాలు వేరు, ఆంధ్ర ప్రాంతం వారి ఆచారాలు వేరు అని ప్రచారం చేసిన స్వార్థయుతులయిన రాజకీయవేత్తల కలుషపూరిత ప్రవచనాలను గర్హించారు. తెలుగు జాతి సంస్కృతి అఖండము, అనశ్వరము అనీ, తెనుగువారిని రెండుగా ఎవ్వరూ విడదీయ లేరనీ ఆయన తెలియజేశారు. అక్కడినుంచి గోదావరిలో లాంచి ప్రయాణం చేసి, పాపికొండల సౌందర్యాన్ని కనులార తిలకించి, వేదములకు పుట్టినిల్లు, ప్రకృతి సందరకు కాణాచియయిన కోనసీమకు చేరుకున్నారు. అక్కడ ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత రాజకీయ రంగంలో తమకు ఎంతో ప్రోత్సాహమిచ్చిన కీ.శే. కళా వెంకటరావు చిత్రపటాన్ని ఆవిష్కరించి, వారి స్వర్గీయ మం ముక్కాలుకు వెళ్లి, సన్నిహిత బంధువులను పరామర్శించి, వారియెడ తమ భక్తి తాత్పర్యాలను వెల్లడించారు. అక్కడినుంచి రాజరాజనరేంద్రుని ఆస్థానమున వెలసిల్లి, ఆంధ్రజాతికి అపూర్వమయిన మహా భారత గ్రంథమును ప్రసాదించిన శ్రీ నన్నయ్యవెలుగొందినరాజమహేంద్రవరమున బహిరంగ సభలో శ్రీ నన్నయ్యకు చేతులెత్తి నమస్కరించి, తెలుగుజాతి ఆచంద్రతారార్కమును కలిసి వుండేట్లు చేయగలిగినది శ్రీ నన్నయ్య భారతము, శ్రీ పోతన భాగవతమే నన్నారు. తరువాత వేదకల్పవృక్ష నికేతనమై, ప్రజల భక్తి భావపరంపరల ముంచెత్తించిన శ్రీ పోతన జన్మించిన బరుగల్లును దర్శించి పోతనకు నమోవాకము లర్పించారు. ముఖ్యమంత్రి తమ పర్యటనలో విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు దర్శించి, తెలుగు జాతి ఐక్యత ఎట్టి పరిస్థితులలోను చెక్కు చెదరదని హామీ ఇచ్చారు. తెనుగు జాతిని ఒక్కత్రాటిపై ఉంచి వారికి సకలైశ్వర్య సంపదలనిస్తూ శ్రీరామ రక్షగా నిలచి వున్న త్రిలింగములను కూడా ముఖ్యమంత్రి సేవింప సమకట్టారు. ఈ కార్యక్రమంలోనే కొన్ని రోజుల క్రితం ఆయన సంస్థానగోడవరి తటమున వున్న శ్రీ ద్రాక్షారామ భీమేశ్వరస్వామిని దర్శించి, అర్చించారు. కొద్ది రోజులలోనే కృష్ణా తీరమున వున్న శ్రీ శ్రీశైల మల్లికార్జునుని ప్రాణహితా గోదావరి సంగమమున వేంచేసి వున్న శ్రీ కాళేశ్వర లింగాన్ని దర్శించి సేవింప బూనారు. దేవాదాయ శాఖ మంత్రిగా శ్రీ నరసింహారావు శ్రీ శైలం, కాళేశ్వరం క్షేత్రముల ఉద్ధరణలో హెచ్చు శ్రద్ధ చూపించారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఆయన వేదోద్ధరణకు దేవాదాయ చట్టంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధినిగూర్చి ఆర్ష విజ్ఞాన రక్షణలో వారి దీక్షను గూర్చి వేద పండితులు, అభిమానులు కొనసీమ పర్యటనలో ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆంధ్ర దేశ పర్యటన ఆంధ్ర, తెలంగాణా ప్రజలమధ్య సౌహార్దతను, సామరస్యాన్ని ఐకమత్యాన్ని ప్రవర్ధమానం చేయడానికి తోడ్పడింది.

ముఖ్యమంత్రి ఎదుర్కొంటున్న మొట్ట మొదటి సమస్య ముల్కీ నిబంధనలు. ఇవి ప్రభుత్వంలోని అన్ని ఉద్యోగాలకు ఆమలు చేయాలని తెలంగాణా ఉద్యోగులు కోరిక. సచివాలయానికి, శాఖాధిపతులు కార్యాలయాలకు వాటిని వర్తింపజేయరాదని ఆంధ్ర ఉద్యోగుల కోరిక. హైకోర్టులోనూ, సుప్రీం కోర్టులోనూ కూడా నాటి శాస్త్రీయతను గూర్చి కొందరు చేసిన దరఖాస్తులు ప్రస్తుతం వివారణలో వున్నాయి. ముల్కీ నిబంధనలకు సంబంధించిన ఈ వ్యవహారం ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి అయిదుగురు న్యాయమూర్తుల పీఠానికి నివేదించడం సక్రమం గదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో దరఖాస్తు చేసింది. 1956 లో జరిగిన పెద్ద మనుషుల ఒప్పందంలో కూడా నివాసార్హత నిబంధన చిన్న ఉద్యోగ లకనే వున్నది గనీ, పెద్ద ఉద్యోగాలకు లేదు. తెలంగాణాలో మొట్ట మొదటి తహసీల్దారు ఉద్యోగలవరకు కూడా నాన్—గజిటెడ్ ఉద్యోగాలుగానే పరిగణింపబడినవి. అయితే తరువాత అవి కూడా గజిటెడ్ అయినాయి. 1959 లో చేసిన ప్రభుత్వ ఉద్యోగాల నివాసార్హతచట్టాన్ని పార్లమెంటులో చేశారు. దాని ప్రకారం చేసిన నిబంధనలలో సచివాలయంలోనూ శాఖాధిపతుల కార్యాలయాలలోను 2:1 నిష్పత్తిలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలవారికి ఉద్యోగాలు వుండాలని నిబంధించారు.

తెలంగాణా ప్రాంతంలో తహసీల్దారు పదవికి క్రింది ఉద్యోగాలకు పదోన్నతి నివాసార్హత ఉండాలనే నిబంధన పెట్టారు. స్థానిక సంస్థల క్రింద కూడా మూడు వందల రూపాయలు లోబడిన నెల జీతపు ఉద్యోగాలకు ఈ ప్రాంతీయ నివాసార్హత వర్తింపజేశారు. అయితే ఈ నివాసార్హత రాష్ట్రంలోని ఒక ప్రాంతానికే వర్తింపజేయడంఅశాస్త్రీయమనీ, రాజ్యాంగ విరుద్ధమనీ సుప్రీం కోర్టు నాటు కొట్టివేశారు. ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించడానికి కేంద్ర ప్రభుత్వం న్యాయమూర్తి శ్రీ వాంఛూ అధ్యక్షతన ఒక ప్రతినిధుల సంఘాన్ని నియమించింది. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను సవరించడానికి పార్లమెంటుకు హక్కు లేదని శ్రీ గోలక్‌నాథ్ వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా రాజ్యాంగ సవరణలకు అవకాశం ఉండదనీ, అధికారం ఉన్నప్పటికీ దేశ సమైక్యత రక్షణ దృష్ట్యా సవరణ సంచితి గాదన్నారు. అయితే స్థానిక ప్రజలకు న్యాయం జరగడానికి స్థానిక ఉద్యోగాల విషయంలో స్థానికంగా అధికారాలు ఉండాలని హామీ ఇచ్చారు. కొన్ని ఉద్యోగ సమస్యల పబ్లిక్ సర్వీసు కమీషన్ పర్యవేక్షణలో నుంచి తప్పించవచ్చునని కూడా వారు తెలియజేశారు. దాని ప్రకారం ప్రభుత్వం తెలంగాణాలో క్రింది ఉద్యోగాల విషయంలో నియామకాధికారాన్ని కలెక్టరులకు అప్పగించింది. ఆ ప్రకారం కొందరు ఉద్యోగుల నియామకాలు కూడా జరిగాయి. అయితే వెనుకజడిన జాతుల జాబితాను హైకోర్టు కొట్టివేసినందువలన ఆ ఏర్పాటును తాత్కాలికంగా ప్రభుత్వం నిలుపుదల చేసి ఉంచింది.

ప్రభుత్వం సిబ్బంది ప్రాంతీయీకరణ కూడా తలపెట్టింది. ఆదిలో ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగుల సంఘాలు ఆ ఏర్పాటుకు సుముఖభావాన్నే ప్రదర్శించారు. ముల్కీ నిబంధనలు తిరిగి అమలులోకి వచ్చేశాయని హైకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా ఈ రెండు సంఘాల మధ్య అనుకున్న సయోధ్య సాధ్యపడ లేదు. ఐ. పి. యస్, ఐ. ఎ. యస్, ఉద్యోగాలకు ముల్కీ నిబంధనలు వర్తించవు. నిజాం కాలంలో కూడా రాజ్యాంగం అమలులోకి రాకపూర్వం కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉద్యోగులనే తెలంగాణా ప్రాంతంలో పెద్ద ఉద్యోగాలలో పోషించారు. తరువాత కూడా ఈ ఏర్పాటులో మార్పు రాలేదు. ఇప్పుడు వచ్చిన ప్రశ్న సచివాలయానికి, శాఖాధిపతులు కార్యాలయాలకు ముల్కీ నిబంధనలు వర్తిస్తాయా ? లేదా ? అన్నదే. న్యాయశాస్త్రవేత్తల అభిప్రాయం ఆటూ, ఇటూ కూడా ఉన్నది. అయితే కేంద్ర ప్రభుత్వం శాస్త్రం ఆ రెంటికీ వర్తించినా, మినహాయింపు చేయడం మంచిదని అభిప్రాయపడుతున్నది. కనీస నివాసార్హత చట్ట పరిధికే సవరణ ఉండవచ్చు. నివాసార్హత చట్టాన్ని రాష్ట్రప్రభుత్వం సవరించాలని కోరితే అందుకూ సిద్ధంగనే ఉన్నామని కేంద్రం చెబుతున్నది. అంటే రాష్ట్ర ప్రభుత్వానికే కేంద్రం స్వేచ్ఛనిచ్చింది. అయితే ముల్కీ నిబంధనలు న్యాయస్థానంలో నిలుస్తాయా లేవో ఎవరు హామీఇవ్వగలరు ? గనుక ఆంధ్ర, తెలంగాణా ప్రాంత దృష్టితో గాక, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా సిబ్బంది ప్రాంతీయీకరణ మూడు, నాలుగు ప్రాంతాలుగా చేసుకోవడం శ్రేయస్కరం. ఆ విధంగా పెట్టుకునే బడ్జెట్‌లో కేంద్రం అనుమతి అవసరం.

రాజ్యాంగానికి ఈ మధ్య వచ్చిన సవరణ దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం కావాలనుకుంటే, ముల్కీ నిబంధనలు పెట్టుకోవచ్చు. ఆ సవరణ చట్టమే చెల్లదనే దరఖాస్తు ఒకటి ఇప్పుడు సుప్రీం కోర్టులో వున్నది. అందువలన ఈ వ్యవహారంలో సామరస్య దృష్టి, సమన్వయ దృష్టి అవసరం. ముల్కీ నిబంధనల విషయంలో హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని కొందరు తీవ్రవాదులయిన తెలంగాణా మంత్రులు, తొందర పడవద్దని ఆంధ్ర మంత్రులు ముఖ్యమంత్రికై ఒత్తిడి తెచ్చారు. అయితేనేం వెనుకంచుకుండా, తాముబోవ్వకుండా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అభిప్రాయం. దీనిని తృప్తికరంగా పరిష్కారం చేయడంలోనే ప్రభుత్వ పరిపాలనా పాటవం, సమర్థత వ్యక్తం గాగలవు.

ఇక పోతే ఆహార ధాన్యాల ధరలు అదుపులోకి వస్తున్నాయని పౌర సరఫరాల శాఖామంత్రి అధికారులు ఇచ్చిన అంకెలనే వల్లించినా, వాస్తవ పరిస్థితి దానికి విరుద్ధంగా ఉన్నది. ముతక బియ్యం బస్తా ఒకటికి రు. 140లు ధర పలుకుతుంటే సాణ్యమయిన బియ్యం బస్తా 165 రూపాయిలు వరకూ పెరిగింది. చౌకధర దుకాణాలలోనూ, బయట మార్కెట్టులోను బస్తా ఒకటికి రు 30 నుంచి రు 40 వరకు తేడావున్నది. దీనికి దళారులు కారణం గావచ్చు. అక్రమ రవాణాలు అరికట్ట లేకపోవడంగావచ్చు. ప్రభుత్వ యంత్రాంగం కటినంగా వ్యవహరించలేక పోవడం గావచ్చు. ఏది ఏమయినప్పటికీ, ప్రభుత్వానికి ధరలు అదుపులో పెట్టడం అనేది కటిన పరీక్ష అనే చెప్పక తప్పదు. దీనిపైననే వారి ప్రజాసంరంజకత్వం ఆధారపడి ఉంటుంది. రూపాయికి కిలోబియ్యం ఇస్తామనే వివాదం వివాదంగనే చాలా మందికి అనుభవంలో తేలుతున్న విషయం. ఒకవంక దుర్భిక్షం, మరొకవంక నిరుద్యోగం, ఇంకొకవంక విద్యార్థుల అశాంతి తాండవిస్తున్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించే దక్షత, సామర్థ్యమూ శక్తిపైననే ప్రజల హృదయాలను ఆకట్టుకునే స్థితి ఆధారపడి ఉంటుంది.

—పి. ఆర్.

నిరుద్యోగ సమస్య నివారణకు వినియోగదారుల పరిశ్రమలు

శ్రీకాకుళంలో రాష్ట్ర గవర్నర్ ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, నవంబరు 13 : పెరుగుతున్న నిరుద్యోగ సమస్య నివారణకు, తగినంత పని లేకుండా ఉండే పరిస్థితి నివారణకు పనివారలకు ఉపాధి కల్పించే వినియోగదారుల పరిశ్రమల చేబూనాలని, ఖర్దరు పరిశ్రమ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నేడిక్కడ పేర్కొన్నారు.

సంపద పంపిణీకీ, నిరుద్యోగ సమస్య నివారణకు ఖద్దరు, గ్రామీణ పరిశ్రమలు తోడ్పడతాయని గాంధిజీ విశ్వసించారని గవర్నర్ అన్నారు. గాంధి మరణానంతరము చేయవలసింది చెయలేదని అన్నారు. ఎక్కువ ప్రజాళిక కేటాయింపులతో కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో ప్రత్యేక మంత్రిత్వశాఖలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో చర్మ పరిశ్రమలు అభివృద్ధి పరచాలన్నారు. ఖాదీ పరిశ్రమ అభివృద్ధికి ప్రతినిధులు మార్గాలు సూచించాలన్నారు.

గవర్నరుగా కాక తాను సామాన్యునిగా ఈ సదస్సులో పాల్గొన్నానని ఆయన అన్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఖద్దరు వల్ల అనేకమందికి ఉపాధి సమకూరిందన్నారు. శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీ ప్రకాశ రాయుడు, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ కోదండ రామస్వామి దంపతులు, శ్రీ వానిలాల గోపాల కృష్ణయ్య శ్రీ తిమ్మారెడ్డి ప్రభృతులను గవర్నరు సన్మానించారు.

అర్సవల్లి సూర్య దేవాలయాన్ని గవర్నరు సందర్శించారు. వంశపారంపర్య ధర్మకర్త శ్రీ బి. జోగారావు గవర్నరుకు పూలమాల వేశారు. పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో గవర్నరుకు స్వాగతమిచ్చారు.

శ్రీకూర్మంలో శ్రీకూర్మనాథస్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త శ్రీ పి. వి. జి. రాజు ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు. అస్తోత్తరపూజ జరిగింది.

శాలిహుండంవద్ద గాంధి హరిజన కాలనీకి రాష్ట్ర గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ ప్రారంభోత్సవం చేశారు. హరిజనులు సమాజమ్రులో భగస్వాములని, అనేక శతాబ్దాలుగ వారిని అస్పృశ్యులుగా ఉంచారని. వారి సముద్ధరణకు కొంత శ్రద్ధ వహించడం జరిగిందని అన్నారు.

హరిజనులకు వ్యవసాయం చేసుకోవడానికి భూములు, మరిన్ని ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆత్రుతతో ఉన్నదన్నారు.

హరిజనులు శ్రమించి పని చేయాలని దుర్వ్యసనాన్ని విడనాడాలని, దుర్వ్యయం చేయరాదని గవర్నరు చెప్పారు. హరిజనులు హరిజనేతరులు కలసి మెలసి వ్యవహరించాలని అన్నారు.

శాసనసభ్యుడు శ్రీ టి. సత్యనారాయణ స్వాగత పత్రం సమర్పించారు.

గార పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎర్రెర్ల అప్పన్న, ఆర్. డి. ఒ. నరసింహారావు గవర్నరుకు స్వాగతం చెప్పారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమన్ యుడు గవర్నర్ వెంట ఉన్నారు.

ప్రపంచ దేశాల మధ్య శాంతియుత సహజీవనం

న్యూయార్క్‌లో చైనా ప్రతినిధివర్గ నాయకుని విజ్ఞప్తి: పెకింగ్‌వైఖరిలో మార్పువస్తున్న సూచన

న్యూయార్క్, నవంబరు 13 : వివిధ దేశాల మధ్య శాంతి యుత సహజీవనం ఉండాలని ఏకాభిప్రాయానికి రావడం ద్వారా నిర్ణయాలు తీసుకోబడ లని చైనా ప్రజారిపబ్లిక్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ చియావో కువాన్—హువా నిన్న ఇక్కడ సమితి ప్రధాన కార్యాలయాన్ని ప్రథమంగా సందర్శించిన సందర్భంలో ఒక సమావేశంలో చెప్పారు.

సమితి సర్వప్రతినిధి సభ అధ్యక్షుడైన ఆదమ్ మాలిక్‌ను చైనా ప్రతినిధి వర్గంకలుసుకున్న సందర్భంలో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. సర్వప్రతినిధి సభ అధ్యక్షుని కార్యాలయం సమితి భవనంలోని 38వ అంతస్తులో ఉన్నది.

చైనా ప్రతినిధి వర్గాన్ని ఆహ్వానించడానికి సమితి సర్వప్రతినిధి సభ సోమవారం నాడు సమావేశమవుతున్నది.

ఈ సమావేశంలో శ్రీచియావో మాట్లాడుతూ 1955లో బాండుంగ్‌లో (ఇండోనేషియా) జరిగినసమావేశాలు గుర్తు చేస్తూ, ఈ మహాసభ శాంతియుత సహజీవన విధానాన్ని చాటి చెప్పనదని, అంతర్జాతీయ వాతావరణాన్ని చక్కబరచి సంప్రతింపులు ద్వారా ఏకాభిప్రాయానికి రావడానికి కృషి చేయాలని చెప్పారు.

ఐక్యరాజ్యసమితిలో బాండుంగ్ సూత్రాలు పాటించబడగలవని తాము ఆశిస్తున్నామన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, నవంబరు 13 : భారత్ రష్యాల మధ్య పౌరాకాశ రవాణా ఏర్పాట్లు జరిగి 15 సంవత్సరాలు పూర్తి అయింది. ఈ సందర్భంగా నిన్న నిక్కడ ఉభయ దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు ప్రారంభమైనాయి.

ఈ చర్చలు పూర్తి అయిన తరువాత నవంబర్ 22న ఉభయ దేశాల మధ్య ఒక ఒప్పందం జరిగే అవకాశాలున్నాయి.

రాష్ట్రపతి వెంటఉన్న పోలీస్‌వ్యాన్‌కు ప్రమాదం

7 గురు పోలీసులకు గాయాలు

విశాఖపట్నం, నవంబరు 13: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితోపాటు నిన్న సాయంకాలం అనకాపల్లి నుంచి ఇక్కడికి తిరిగి వస్తూండగా, ఆగంపూడివద్ద ఒక పోలీసు వ్యాను ప్రమాదానికి గురయింది. ఇందువల్ల ఆరుగురు రిజర్వు కానిస్టేబుల్స్, డ్రయివరు గాయపడ్డారు. ఒక కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడు. (స్వ. వి.)

బంగ్లా శరణార్థుల వల్ల విదేశాలం బారత్‌లో విపరీత స్థితి

పాక్ విదేశాంగ కార్యాలయం అధిపతి ఒప్పుకోలు: ఉభయ దేశాలు యుద్ధ స్థితిలో వున్నవనిప్రకటన

ప్రధాని ఆశాభావం

(1వ పేజి తరువాయి)

పాన చేసుకున్నారని తాము భావిస్తున్నట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి గాంధి తెల్పారు.

పశ్చిమ జర్మనీ ప్రధాని శ్రీ విల్లీబ్రాంట్ మరికొందరు ఇతర నాయకులు కలసి,సమ్మత పరిస్థితి వల్ల కలిగే పరిణామాలను పాకిస్తాన్ సైనిక పాలకులకు చెప్పి, రాజకీయ పరిష్కారం మాత్రమే సాధ్యమన్న విషయం వారికి వివరించడానికి ప్రయత్నించాలని తాము అంగీకరించిన మాట వాస్తవమేనని శ్రీమతి గాంధి ఒక ప్రశ్నకు సమాధానంగ చెప్పారు. అయితే ఆ పరిష్కారం ఇదివరలో ఎన్నికైన బంగ్లాదేశ్ ప్రతినిధులకు ఆమోదనీయమైనదై ఉండాలని ఆమె అన్నారు.

కాందిశీకులు వస్తుశాలలకు తిరిగి వెళ్లేందుకు ఒక పద్ధతి ప్రకారం ఏర్పాట్లు జరగాలని తమకు ఎవరూ సూచించలేదని శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రశ్న : మీరు జరిపిన పర్యటన దృష్ట్యా బంగ్లాదేశ్ సమస్యకు పరిష్కారం సాధించడానికి భారత దేశానికిగాని, పాకిస్తాన్‌కు గాని లేదా ప్రపంచానికిగాని ఎంత కాలం పడుతుందని మీరు భావిస్తున్నారు.

శ్రీమతిగాంధి : ఇలాంటి విషయాలలో తేదీలు నిర్ణయించి చెప్పడం సాధ్యం కాదు. నేను నా సహచరులతో మాట్లాడాలి. పరిస్థితిని యావత్తు సమీక్షించవలసి ఉంటుంది.

చైనీయుల వైఖరి గూర్చి అడుగగా, వివిధ సంఘటనలను, పత్రికలలో వెలువడుతున్న వార్తలను చూచినట్లయితే, దాని వైఖరిలో మార్పు వచ్చినట్లు స్పష్టంగా తెలుస్తుందని ఆమె అన్నారు.

భారత్—చైనా దేశాలు పరస్పరం రాయబారులను నియమించుకొనడం ఎప్పుడు జరుగుతుందో తమకు తెలియదని శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రశ్న : మీరు ఫ్రాన్స్ మధ్య వర్తిత్వం గూర్చి మాట్లాడారా ? మధ్య వర్తిత్వం వహించడానికి వారు సంసిద్ధత చూపారా ?

శ్రీమతిగాంధి : మీరు సందర్భం నుంచి వేరు చేసి ఈ ప్రశ్నను తెచ్చారు. లాంఛన ప్రాయంగా వారు అందుకు సంసిద్ధత చూపడంగాని, దానిని ఆమోదించడంగాని జరుగలేదు.

శ్రీ జుల్ ఎ. భుట్టో పెకింగ్ యాత్రను గూర్చి మీ మద్దింపు ఏమిటని ప్రశ్నించగా, మీకు మీరే నిర్ణయించుకోవచ్చు అని శ్రీమతి గాంధి ప్రత్యుత్తరమిచ్చారు.

కాందిశీకులను దేశ జనాభాలో కలుపుకునేందుకు భారత దేశం పెట్టే షరతు ఏమిటని ఒక విదేశ పత్రికా విలేఖరి అడిగారు.

శ్రీమతి గాంధి ఉదాత్తస్వరంలో ప్రత్యుత్తరమిస్తూ తప్పనిసరి పరిస్థితులలో తమదేశం విడిచివచ్చిన ఇంతమంది విదేశ పౌరులను ఏ దేశమైనా ఎందుకు తన పౌరులుగా స్వీకరించాలో తమకు అర్థం కావడం లేదన్నారు.

ఇంత ఎక్కువ మంది జనాన్ని స్వీకరించవలసిందిగా భారతదేశానికి ఎవరైనా సూచించడం చింతగా ఉంటుందని కూడా ఆమె అన్నారు.

కాందిశీకులలో ఎక్కువ మంది హిందువులేనని ఒక విలేఖరి పేర్కొనగా, భారతదేశం మత ప్రతిపత్తి లేని రాజ్యమనీ, అది హిందువులకు, ముస్లింలకు మధ్య విభక్తత చూపదనీ శ్రీమతి గాంధి ప్రత్యుత్తరమిచ్చారు.

కాందిశీకులకు శీఘ్రంగా సహాయంఅందచేయగలమని కొన్ని దేశాలు తమకు సూచించినవని ఆమె మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అవామీలీగ్ నాయకుడు షేక్‌ముజిబుర్ రహ్మాన్ బ్రతికి ఉన్నారో, లేదో తెలియదని ఆమె చెప్పారు.

తాము తమ మంత్రివర్గ సహచరులతో ఇంకా మాట్లాడలేదు కాబట్టి అత్యవసర పరిస్థితి ప్రకటన గూర్చి ఏమీ చెప్పజాలమని శ్రీమతి గాంధి వివ్వయూ అన్నారు.

కేంద్రమంత్రివర్గంఅత్యవసర పరిస్థితి ప్రకటనకు సుముఖంగ ఉన్నట్లు వెలువడిన ఒక పత్రికా వార్తను ఒక విలేఖరి ప్రస్తావించారు.

సరిహద్దులలో ఏర్పడిన పరిస్థితిని అట్టి కాలం సహించే వీలు లేదని తాము అన్న విషయాన్ని శ్రీమతి గాంధి దృష్టికి ఒక విలేఖరి తీసుకురాగా, ఉద్రిక్తత పెరిగి పోతుంటే, పరిస్థితి సహించవలసి జానిదిగ తయారవుతుందని వేరే చెప్పవలసిన అవసరం లేదు అని ఆమె ప్రత్యుత్తర మిచ్చారు.

— — ०:०— —

అమెరికా వ్యవసాయ మంత్రి రాజీనామా

వాషింగ్టన్, నవంబరు 13 : అమెరికా వ్యవసాయ మంత్రిగా ఉన్న శ్రీ క్లిఫర్డ్ హార్డెన్ తమ పదవికి రాజీనామా యిచ్చారు. అధ్యక్షులు నిక్సన్ ఆయన స్థానే విశ్వవిద్యాలయ వ్యవసాయవేత్త అయిన శ్రీ ఎర్ల్‌బట్జ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు.

శ్రీ హార్డెన్ వయస్సు 56 సంవత్సరాలు. 1969లో నిక్సన్ పదవిలోకి వచ్చిన తరువాత మ

50 పైసలు లాభంపొందండి!

ఈ నదుపాయం సరకు ఉన్నంత వరకు మాత్రమే లభిస్తుంది.

ఆకర్షణీయమైన 50 పైసల వెలవరగల సంచిలో అనేక విధాల ఉపయోగపడు రత్నా మీకు 10 పైసలకు మాత్రమే లభిస్తుంది.

పోషక బోర్నవిటా టిన్ కొనండి దానిలో సంచిలో ఉపయోగపడు అందమైన రత్నా పొందండి. అది పొలియస్టిరీన్‌తో తయారు చేయబడింది. ఇందులో మీరు పంచదార, ఉప్పు, మసాలా మరి తదితర ఆహార పదార్థాలను ఎంతో వీలుగా పోసికొనవచ్చును.

ఎకానమి టిన్ కొనువారికి గూడ ఈ ప్రత్యేక నదుపాయం గలదు.

శక్తి, ఉత్సాహం మరియు రుచి కోసం బోర్నవిటా!

BENSONS-7396 TEL.

S C I
The Shipping Corporation Of India Ltd.
స్టీల్ క్రెట్ హౌస్, దినేసా వాడా రోడ్డు, బొంబాయి-20

టి.ఎస్.ఎస్. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

మద్రాసు/పినాంగ్/సింగపూర్

అనుకూలమైన వాతావరణము వలన సైగోన్ నౌక యిప్పుడు మద్రాసునుండి సరావరి పినాంగునకు తేది 16 నవంబరు 1971 సా॥ 3 గంటలకు బాగుట్టం వెళ్లకుండా ప్రయాణమై పోగలదు.

నౌకలో యెక్కు ఏర్పాట్లు :

తేది 16—11—71 మధ్యాహ్నం వార్తు క్యే యందు ప్రారంభమగును.

తేది 16—11—71 ఉ. 9 గంటల నుండి బంక్, డెక్ & సెలూన్ ప్రయాణికులు ఉ. 10 గంటల నుండి నౌకలో యెక్కు ఏర్పాట్లు ప్రారంభమగును.

ఆ దినము మ. 12 గం. పైగా వచ్చినవారు వైద్య పరీక్షకు ఆలస్యముగా వచ్చిన వారుగనుగాన నౌకలో ఎక్కుటకు అనుమతింపబడరు.

బాగవట్టం ప్రయాణికులు మద్రాసులోనే నౌకయెక్కవలసినదిగా కోరబడ్డారు. వారు సరుకులు తేదీ 15—11—71 మధ్యాహ్నం 12 గంటలలోగా చేరవేయు ఏజెంటుతో సరుకులు రవాణాకు అంగీకరింపబడక పోవచ్చును.

ఈ నౌక సరావరి పినాంగునకు తేది 16 నవంబరు 1971 సా॥ 3 గంటలకు ప్రయాణమై పోవును.

ఇతర వివరములకు ఏజెంట్లుతో సంప్రదించగోరడమైనది.

ఏజెంట్లు :

మో॥ కె.పి.వి. షేక్ మహమ్మద్ రౌదర్ & కం. ప్రై. లి॥
41, లంగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్ : 25756 (3 లైనులు) తంతి "SHIPINDIA"
సందుకాళ్ళై, నాగపట్నం.
ఫోన్ : 272 తంతి : "SHIPINDIA"

ఫిజిదీవులకు చేనేత వస్త్రాల ఎగుమతి

మంత్రి దేవానందరావు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13 : ఫిజీ ద్వీపంలో జరుగబోయే ఫిషిక్ చేనేత ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ నుండి చేనేత వస్త్రాల ఎగుమతి నిమిత్తమై ఫిజీలోని భారత్ రాయబారి శ్రీ భగవత్ సింగ్ తమను కోరారని వేడిక్కడ పరిశ్రమలశాఖ సంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రి శ్రీ దివాన్. దేవానందరావు ఒక పత్రికా సమావేశంలో తెలియ జేశారు.

ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, ఫిజీ ద్వీపము, సింగపూర్, న్యూజిలాండ్ దేశాలలో వ్యక్తిగత హోదాలో క్రైస్తవ మత బోధన ఉపన్యాసాలు ఇచ్చేందుకు వెళ్ళి స్వదేశానికి ఇటీవలనే ఆయన తిరిగి వచ్చారు.

తాము తిరిగిన దేశాలలో యాత్రా సంబంధమైన స్థలాలను పెక్కింటిని దర్శించామని, మన రాష్ట్రంలో యాత్రా స్థలాలు అభివృద్ధి జరిపేటప్పుడు ఇవన్నీ తమ దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా అభివృద్ధి పరుస్తామని ఆయన అన్నారు.

విదేశాలలో తమ అనుభవాలను అన్నింటినీ ఆయన సవివరంగా పత్రికల వారికి తెలియ జేశారు. పశ్చిమ ఆస్ట్రేలియాలో పెర్త్ నగరంలోని విశ్వ విద్యాలయాలు, గ్రంథాలయాలు తాము దర్శించామనీ, అక్కడి వాటిని నడుపుతున్న తీరు తెన్నులు తమను ముగ్ధులను చేశాయని ఆయన అన్నారు.

ఆస్ట్రేలియాలోని భారత్ యాత్రా సంబంధ కార్యాలయం తాము దర్శించామనీ అక్కడి పనితీరులో చక్కటి మర్యాద సేవలభిస్తుందని ఆయన అన్నారు. ఆస్ట్రేలియాలోని భారత్ వాణిజ్య సంస్థ అధికారి, భారత్ నుంచి గంధము, వస్త్రాలు, ఆవకాయల ఎగుమతి విషయమై సత్వర చర్యలు తీసుకోవాలని తమను కోరారని ఆయన చెప్పారు.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, స్విట్జర్లాండ్, సింగపూర్ దేశాల్లో రహదారులు అతి శుభ్రంగా ఉంచుతారనీ, ప్రజలు నాగరికంగా రహదారి శుభ్రత, సాధారణ శుభ్రత గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారని ఆయన వివరించారు. ఫిజీ—ఆంధ్రప్రదేశ్‌ల మధ్య రైతుల బృందం మార్పిడి జరుగాలని ఫిజీలోని భారత హైకమిషన్ తమకు సూచించిట్లు ఆయన చెప్పారు. నగరంలోని రవీంద్రభారతి, ఇతర యాత్రా స్థలాలను తాము స్వయంగా దర్శించి యాత్రాస్థలాలలో పరిస్థితుల మెరుగుకు కృషి చేస్తామనిఆయన అన్నారు.

———o:o———

నర్సాపూర్‌లో హర్తాల్

నర్సాపూర్, నవంబరు 13 : నమ్మెచేస్తున్న విద్యార్థుల పట్ల పోలీసుభూతాగా నిద్రను పట్టణంలో పూర్తి హర్తాల్ జరిగింది. అన్ని దుకాణాలు మూసివేశారు.

———o:o———

ఒరిస్సా తుపాన్ బాధితులకు జపాన్ సహాయం

టోక్యో, నవంబరు 13: ఒరిస్సా తుపాన్ బాధితులకు జపాన్ ప్రభుత్వం 10 వేల అమెరికన్ డాలర్లు మంజూరు చేసింది. ఈ విషయాన్ని వేడిక్కడ జపాన్ విదేశాంగశాఖ వారు ప్రకటించారు.

ఆంధ్ర ఎం. ఏ. ఎం. ఎస్‌సి (టెక్) బి.ఏ (ఆర్.ఆర్.) 3వ సం॥ ఫలితాలు

వాల్తేరు, నవంబరు 13: 1971 జూన్ నెలలో జరిగిన పై పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థులు:

ఎం. ఏ. డిగ్రీ బ్రాంచి VII ఎకనామిక్స్ – ప్రీవియస్

ప్యాసైనవారు: 282 83 85 87 88 90 91 92 93 94 96 97 98 99 301 02 03 04 05 06 07 08 10 11 13 14 17 18 19 23 25 26 27 30 49 51 52 53 58 68 70 71 73 74 1644 46 47 48 49 50 52 53 54 55 56 57 58 59 60 62 63 64 66 67 68 69 71 72 73 74 75 76 77 79 80 81 82 83 85 88 89 93 94 97 98 99 700 02 10 12 13 17 18 19 28 29 34 36 39 40 41 45 50 52 54 57 60 63 64 67 70 71 72 75 77 78 82 84 85 86 842 43 44 45 46 46—ఎ 47 48 49 50.

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును:

320 45 47 59 65
1651 703 09 21 26 31 841.

బ్రాంచి VIII ఇంగ్లీషు లాంగ్వేజి అండ్ లిటరేచర్ ప్రీవియస్

ప్యాసైనవారు: 427 28 29 30 31 33 35 36 37 39 40 41 42 43 44 46 47 49 50 52 53 54 55 56 58 60 61 62 63 65 66 72 73 75 76 78 80 84 85 86 87 89 94 98 500 04 06 07 08 15 16 20 27 30 31 32 33 34 36 38 40 41 42 43 43—ఎ 1860 61 62 63 64 66 67 68 71 72 73 78 79 80 81 82 85 87 88 89 93 96 98 99 900 02 03 04 07 11 13 15 17 19 21 23 24 26 28 31 33 34 35 43 46 49 51.

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును:

499 525
1858 65 70 76 77 86 952

బ్రాంచి X తెలుగులాంగ్వేజి అండ్ లిటరేచర్ ప్రీవియస్

ప్యాసైనవారు: 666 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 87 88 89 90 92 93 94 96 96 97 98 700 01 02 03 04 05 09 15 22 23 24 25 27 29 34 35 36 37 38 39 44 45 46 47 48 49 53 54 58 60 65 67 68 69 71 73 77 78 78—ఎ 79 80 2071 72 73 74 75 76 77 79 80 81 82 83 84 85 86 88 89 90 93 95 96 97 99 100 01 03 04 05 07 08 09 10 11 13 14 15 16 18 23 24 25 27 28 34 39 40 41 46 47 48 51 53 56 57 58 63 66 68 69 70 71 72 73 74 76 79 80 81 85 86 89 90 91 92 93 98 200 02.

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును: 2094 98 149.

ఎం. ఎస్‌సి. (టెక్) మెటీరియలజీ అండ్ వోషియనోగ్రఫీ–పార్టు II 2వ సంవత్సరం (న్యూరెగ్యులేషన్స్)

ప్యాసైనవారు: 838 39 40 41 42 43 44 45.

పార్టు I – 2వ సంవత్సరం వోల్డ్ రెగ్యులేషన్స్

ప్యాసైనవారు: లేరు.

ఫైనల్ – పార్టు I అండ్ II

డిస్టింక్షన్‌తో ఫస్ట్‌క్లాస్: లేరు.
ఫస్ట్‌క్లాస్: 850 52 55 56 58
సెకండ్‌క్లాస్: 853 54 59.

బి. ఏ. (ఆర్. ఆర్.) 3వ సం. ఫలితాలు

వాల్తేరు, నవంబరు 13: 1971 సెప్టెంబరులో జరిగిన బి. ఏ (ఆర్. ఆర్) 3వ సంవత్సరం పరీక్షలో కృతార్థులైన అభ్యర్థులు:—

బి. ఏ. (ఆర్. ఆర్.) 3వ సంవత్సరం

ఫస్ట్‌క్లాస్ : లేరు.
సెకండ్‌క్లాస్ : లేరు.
థర్డ్‌క్లాస్ : 146 463.
పూర్తి పరీక్ష : 250 370 555 66.
మేథమెటిక్స్ ఫస్ట్‌కోర్సు : 20 328 62 424 580 83 84
మేథమెటిక్స్ సెకండ్ కోర్సు : 63—ఎ
హిస్టరీ : 9 25 72 73 94 129 37 40 45 47 50 61 245 51 53 56 62 63 84 92 95 301 04 21 23 25 73 74 80 83 429 46 49 54 56 57 64 65 66 68 69 70 75 77 501 18 41 49 62 67 68 74 94 97 601 05 06 08 12 19.
ఎకనమిక్స్ :— 5 7 20 21 22 23 24 42 52 64 65 66 68 129 42 43 47 53 54 55 56 60 240 43 44 49 57 60 93 321 22 23 24 27 55 60 62 68 73 74 75 78 416 58 64 72 73 78 98 502 13 16 39 40 46 51 54 56 58 59 69 80 81 91 92 94 95 96 98 99 602 09 11 13.
పాలిటిక్స్ :— 19 26 42 47 68 82 131 50 58 62 217 19 27 40 44 56 89 520 59 60 61 67 75 86 87 455 65 66 74 92 500 12 39 74 87 90 91.
ఫిలాసఫీ :—132 333 578.
సోషియాలజీ :— 19 56 230 61 333 81 82 550 77.
సోషలిజమ్ :—300
సంస్కృతం :—132 576.
తెలుగు :— 27 168 75 251 62 90 303 85 476 79 544 76 617
హిందీ :— 178 320.
ఇంగ్లీషు :— 171 305 519

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును :— 10 43 61 83 89 13 859 64 762 102 231 90—ఎ 302 37 64 421 31 59 520 57 614 20 21.

మతాంత్రికరణదోషము

వివిధ మత సూత్రాల సంపూర్ణంలో సంగ కండి. చదవండి నిర్ణయించండి. ఉపద్రవములకు వెంటనే వ్రాయండి.

పోస్టు బాక్సు నెం. 1588, సికింద్రాబాదు—3.

మూలవ్యాధికి
సూర్యాస్ వర్మ బిళ్లలు
వెంటనే పనిచేయును
శ్రీసూర్య ఆయుర్వేద నిలయం.
పిఠాపురం. ఆంధ్ర.
అన్ని మందుల షాపులలోను దొరకును.

ఎక్కువ మైలేజికి, రోడ్డును అంటిపెట్టుకొని సుఖమైన ప్రయాణానికి

RAJDHANI SPECIAL రాజధాని స్పెషల్
MILESTONE మైల్‌స్టోన్ వైలెక్స్
& HRI హెచ్ఆర్ఐ వైలెక్స్
టైర్లు & ట్యూబులు

తయారీదారు: హర్యానా రబ్బర్ ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్, సోనేపట్, హర్యానా,

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ సెంచురీ ట్రేడింగ్ కం., గాంధీనగరం, విజయవాడ—3 (ఆం. ప్రదే)

ఆశాజనకమైన ఈ సదవకాశమును పొందండి!

తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు కొనండి

మరియు అద్భుతమైన ఈ అవకాశంయొక్క పట్టు వదిలకండి

Rs. 2,00,000/-

5331 బహుమతులు

డ్రా జరుగు తేది 30.11.1971

తమిళనాడు రాఫిల్ ఇంతవరకు 258 లక్షాధికారులను చేసింది!

ఒక ప్రత్యేక బహుమతి రు 2,50,000

(అన్ని సీరీస్‌లకు కలిపి)

సాధారణ బహుమతులు (ఒక్కొక్క సీరీస్‌నకు)

ఒక రెండవ బహుమతి	రు. 1,00,000	రు. 1,00,000
5 మూడవ బహుమతులు	రు. 10,000 ఒక్కొక్కటి	రు. 50,000/-
10 నాలుగవ బహుమతులు	రు. 5,000 ఒక్కొక్కటి	రు. 50,000/-
50 ఐదవ బహుమతులు	రు. 1,000 ఒక్కొక్కటి	రు. 50,000/-
1000 ఆరవ బహుమతులు	రు. 100 ఒక్కొక్కటి	రు. 1,00,000/-
		రు. 3,50,000/-

ఒక టిక్కెట్టు వెల రు. 1/- మాత్రమే

జాతీయీకరణ: డైరెక్టర్ ఆఫ్ లాటరీస్ & పబ్లిసిటీ, గవర్నమెంట్ ఆఫ్ తమిళనాడు, మద్రాసు—9.

* 5 సీరీస్ జారీకి అనుమతి.

ఉత్తర ప్రత్యుత్తరములన్నీ డైరెక్టర్ ఆఫ్ రాఫిల్, తమిళనాడు, మద్రాసు—2 జారీకి మాత్రమే వ్రాయబడును.

పెట్టుబడి ఒక రూపాయి

గెలుపు ఖచ్చితం

ఓగలె ప్రభాకర్ లాంతర్లు

దేదీప్యమానమైన కాంతికి దివ్యంగా ఎప్పుడూ ఆధారపడదగినవి

ఓగలె గ్లాస్ వర్క్స్ లిమిటెడ్, ఓగలెవాడి, డిస్ట్రిక్ట్ సతారా.

దేశీయ ఉత్పత్తులద్వారా విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడేందుకు

పారిశ్రామికులు, ఉత్పత్తిదార్లు, వ్యాపారస్థులు, సప్లయిర్లు ఆర్డినెన్సు శాంపిల్ రూములకు విచ్చేసి, దిగుమతి కాబడియున్న అయిటముల నమూనాలను పరీక్షించి, అక్కడనే కక్కడనే తమకు కావలసిన సామగ్రి పరిమాణములకు కోటేషను లను ఆయా ఒ. పి. శాంపిల్సు రూములకు అందజేయ గోరదమైనది.

ఢిల్లీ :— నెం. 1 ఆర్డినెన్సు శాంపిల్‌రూము, మూడవ అంతస్తు, ఉడ్స్ ఎలిటీ సదన్, న్యూఢిల్లీ. (ఫోన్ : 561999.)

బొంబాయి :— నెం. 2 ఆర్డినెన్సు శాంపిల్‌రూము, స్పెన్సర్ హిల్ అపార్ట్‌మెంట్ రోడ్, టాంకురోడ్, బొంబాయి. (ఫోన్ : 373372/43)

కలకత్తా :— నెం. 3 ఆర్డినెన్సు శాంపిల్ రూము, C/O ఆర్డినెన్సు డిపో, ఆలిపూరు, కలకత్తా—27. (ఫోన్ : 45—7059)

మద్రాసు :— నెం. 4 ఆర్డినెన్సు శాంపిల్‌రూమ్, ఇండస్ట్రియల్ హౌస్, అయిత్తూరు, మద్రాసు—58. (ఫోన్ : 60477)

davp 71/359

వైద్య నిపుణులరా క!

చర్మ వ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు
Dr. R. V. రాజన్, B.M.P. (ind) S.M.P.
క్రింది కేంద్రాలకు ప్రతినెలవస్తారు. తామర, బొల్లి, తెల్ల మచ్చ, మేహవ్యాధులు, మూలవాయువు, అస్త్రమూత్రం, లైంగిక బలహీనత, ధాతు బలహీనత, జీవిత నిజాల జీవితాలు వంటివి మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.
సంప్రదింపులకు ఫీజు రు. 3/— సంప్రదించే వేళలు ఉ. 8 నుండి సా. 4 వరకు.

15	నవంబరు శనివారం	ఛాందా లాడ్జి, నెహ్రూ ఆఫీసు ఎదురుగా.
16&17	హైదరాబాదు	శాంతిమహల్ హోటల్, సికింద్రాబాదు రోడ్డు.
18	— నిజామాబాదు	శాంతిమహల్ లాడ్జి, స్టేషన్‌రోడ్డు.
19	— పరకాల	హోటల్ మురళి, స్టేషన్‌రోడ్డు.
20	— జమ్మికుంట	న్యూ మారుతి, బస్టాండు దగ్గర.
21	— రాజమండ్రి	శాంతిమహల్ హోటల్, మెయిన్‌రోడ్డు.
22	— తణుకు	శాంతిమహల్, రైల్వేస్టేషన్ దగ్గర.
23	— విజయవాడ	మోడర్న్ కేఫే, బందరురోడ్డు.
24	— గుంటూరు	ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్‌రోడ్డు.
25	— చీరాల	జీవన్‌లాడ్జి.
26	— ఒంగోలు	హోటల్ అవిలాష.
27	— నెల్లూరు	శ్రీకోమలలాడ్జి, జి. జి. స్ట్రీట్.
28	— తిరుపతి	హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర.
29	— చిత్తూరు	ఎం. వి. ఆర్. లాడ్జి, స్టేషన్‌రోడ్డు.

KARTHIKEYA VAIDYASALAI,
PALANI Tamil Nadu

శస్త్ర చికిత్స లేకుండా విశ్రాంతి పొందగలరు

డా. రాయ్

బలహీనత మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుటవలన బబ్బు వయసుగాక వినుగుచెందిన యీడుల వెంటనే 20 సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాతిగాంచిన డా. రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డ్) సెక్సు స్పెషలిస్టు (గుప్తరోగముల స్పెషలిస్టు) సంప్రదించి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనత మందువల్లనే కాక విద్యుచ్చక్తి యంత్రముల వలన కూడా బాగుచేయబడును. దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయం :
ఉదయం గం. 8—00 నుండి మ. 1—00
సాయంత్రం గం. 4—00నుండి రా:9—30

రాయ్ మెడికల్ హాల్

BRANCH OFFICE :
మొదటి అంతస్తు,
గాంధీనగర్,
(అలంకార్‌టాకీస్ ఎదుట),
విజయవాడ - 3

HEAD OFFICE:
మొదటి అంతస్తు,
పెయింట్ మేరీస్ రోడ్,
మనోహర్ టాకీస్ వద్ద,
సికింద్రాబాద్ (ఎ. పి.)
ఫోన్ : 72184.

బంగారం! నీకోసం
అరుపెలలుగా గాడదలా
అరచి...అరచి...
ఆరురోజులుగా కుక్కలా
అరుస్తున్నాను!...
ఈకుక్క అరుపులు
అసలు రహస్యం ఏమిటో
మీరే చూడండి!

శ్రీ పద్మా ఆర్ట్స్ వారి
కూతురు-కోడలు

DEVI త్యాగరాజ్ Geetha

శ్రీ అట్లూరి వీరరాఘవయ్య.

నిర్యాణము

మా అన్నగారు శ్రీ అట్లూరి వీరరాఘవయ్యగారు (ఉపాధ్యక్షులు, మండపల్లి సంచాయితీ సమితి, కృష్ణాజిల్లా) 8—11—71 తేదీ సోమవారమునాడు బంధు మిత్రులను దుఃఖసాగరమున ముంచి పరమపదించినారు.

పెద్దకర్మ 18—11—71 తేదీ గురువారము మా స్వగృహమందు జరుపబడునని తెలియ జేయుచున్నాము.

అట్లూరి వెంకయ్య,
కైకలూరు తేదీ : 12.11.71

కొవిలిపాటి విజయలక్ష్మి రాసిన 'విధివిన్యాసాలు' నవల ఆధారంగా నిర్మించబడిన చిత్రం. చూడండి!

భర్త చిన్నచూటే భార్యకు స్వర్గం. భర్తకు దూరమైన ఆడది అందరికీ అంటువ్యాధి!

సత్యచిత్ర సమర్పణ
తాసిల్దారుగారి అమ్మాయి

నిర్మాత: దర్శకత్వం
కె.ఎస్.ప్రకాశరావు
నిర్మాతలు
సత్యనారాయణ. సూర్యనారాయణ

నూతన ఒప్పందబుకింగులు
లక్ష్మీ కంబైన్స్

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

LAKSHMI

ఆంధ్రపత్రిక వారపత్రికి చదవండి!

ఆంధ్రదేశంలో 5 కేంద్రాలలో నడుస్తోంది!
ఈ మధ్యకాలంలో ఏకాంబరిత్రానికి ఇటువంటి ప్రజాదరణ లభించలేదు!
*
ధర్మేంద్ర-శ్రీదేవి-శోభన్ బాబు-లక్ష్మీ భాయి
*

నేడే విడుదల!
ఉదయం ఆటలతో
మచిలీపట్నం శ్రీవెంకటేశ్వర టాకీస్
క్రక్కలిపట్టి కృష్ణలతో నడుస్తోంది!
విజయవాడ-ఊర్వశి 70mm A/c
వైజాగ్ మనోరమ
నెల్లూరు-శ్రీరామ్ A/c
గుంటూరు-జ్యోతిమహల్
ఆంధ్ర సంచికర్షణలో
మేరా గాంవ్ మేరా దేశ్
నిర్మాత: దర్శకత్వం:
రాజ్‌ఖోస్లా, లక్ష్మీకాంత్ ప్యారేలాల్
శ్రీవిజయలక్ష్మి అభినందనలతో

సురేష్ మూవీస్
ప్రేమనగర్
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: డి.రామానాయుడు
దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు

34 కేంద్రములలో
50 రోజులలో
వసూలైన కలెక్షన్స్
రు. 33,59,127

విజయవాడ	...	రు. 2,02,184
గుంటూరు	...	1,62,557
విశాఖపట్టణం	...	1,86,991
నెల్లూరు	...	1,69,222
రాజమండ్రి	...	1,47,027
కాకినాడ	...	1,21,129
విజయనగరం	...	93,884
ఏలూరు	...	84,472
భీమవరం	...	74,912
మచిలీపట్టణం	...	77,513
గుడివాడ	...	64,976
తెనాలి	...	93,005
శ్రీకాకుళం	...	83,070
బొబ్బిలి	...	54,038
అనకాపల్లి	...	65,470
తణుకు	...	52,660
తాడేపల్లిగూడెం	...	60,021
ఒంగోలు	...	62,586
అమలాపురం	...	65,820
చీరాల	...	51,296
కడప	...	70,450
కర్నూలు	...	81,760
అనంతపూర్	...	79,031
బళ్లారి	...	72,539
ప్రొద్దుటూరు	...	68,193
హైదరాబాద్	...	3,31,227
సికింద్రాబాద్	...	1,52,381
వరంగల్	...	1,30,583
ఖమ్మంమెట్టు	...	66,450
నిజామాబాద్ (30రో)	...	48,200
మహబూబ్‌నగర్ (43రో)	...	47,170
తిరుపతి	...	1,13,061
మదనపల్లి	...	60,774
చిత్తూరు (45రో)	...	64,475

ప్రేమనగర్ పాటల పాటలో పాల్గొనండి!
ఆకర్షణీయమైన బహుమతులను గెలుచుకోండి!!
పాటల వివరాలకు
ఆయాథియేటరులలో సంప్రదించండి!!!

నవంబర్ 27 విడుదల!

M. బాలయ్య B.E., సమర్పించు
అమృతా ఫిలిమ్స్ వారి
చెల్లెలి కాపురం
స్క్రీన్‌ప్లే - దర్శకత్వం
K. విశ్వనాథ్ B.Sc.,
మాటలు: B. కృష్ణస్వామి. A. సూర్యనారాయణ
సంగీతం K.V. మహాదేవన్



శ్రీ ఫిలిమ్స్
SUVARNA
STUDIO Roopharts